Happy Work Anniversary. 1St Year

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152




సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శనివారం 8 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 8 February 2025 PAGES : 8 PRICE : 5/-

# పీఎం అజయ్ ఆదర్శ గ్రామ్ పథకం అమలుకు నిధులివ్వండి

- కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్‌కు విజ్ఞప్తి చేసిన మంత్రి బాల వీరాంజనేయులు
- 526 గ్రామాలకు సంబంధిమంచి రూ. 110 కోట్లు వెంటనే విడుదల చేయాలి
- 75 సాంఘిక సంక్షేమ నూతన వసతి గృహాల నిర్మాణానికి రూ. 245 కోట్లు
- దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో మూడు హాస్టల్స్ నిర్మించాలి




**ఢిల్లీ**

పీఎం అజయ్ ఆదర్శ గ్రామ పథకం అమలుకు ఏపీలో ఎంపిక చేసిన 526 గ్రామాలకు సంబంధిమంచి రూ. 110 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్, సహాయ మంత్రి రామ్ దాస్ అథవాలేతో రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి కోరారు. శుక్రవారం డిల్లీలో ఆయన వారితో సమావేశం అయ్యారు. అదేవిధంగా 75 సాంఘిక సంక్షేమ నూతన వసతి గృహాల నిర్మాణానికి రూ. 245 కోట్లు, పీఎం అజయ్ కింద డా.బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.193 కోట్లు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు పరిహారం నిధులు రూ.95.84 కోట్లు విడుదల చేయాలని కోరారు. దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో మూడు హాస్టల్స్ నిర్మించాలని, 23 ఏళ్ళు దాటిన దివ్యాంగులకు వసతి గహాల్లో ఉండేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించాలని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి కేంద్ర మంత్రులను కోరారు. వీటన్నింటికి వారు సానుకూలంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ కు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తామని తెలిపారు




## తమిళనాట బీజేపీ ప్లాన్ బీ

- ఎన్నికలకు ఏడాది ముందు నుంచే నయా స్కెచ్..!
- గత ఎన్నికల్లో తమిళనాడులో పాగా వేసేందుకు వేసిన స్కెచ్ పనిచేయక పోవడంతో ఈ సారి నయా స్కెచ్‌తో బీజేపీ ముందుకు వెళుతోందన్న చర్చ
- డిఎంకేని గద్దె దించడమే లక్ష్యంగా.. అయితే నేరుగా లేదంటే ఇండైరెక్ట్‌గా కొట్టేందుకు కమలనాథుల ప్లాన్



## ట్రంప్‌తో మోదీ మీటింగ్ ఫిక్స్

- "ఫిబ్రవరి 12,13 తేదీల్లో ప్రధాని మోదీ అమెరికాలో పర్యటన
- ట్రంప్ ప్రమాణస్వీకారం అనంతరం మొదటగా కలుసుకోనున్న కొద్ది మంది ప్రపంచ నేతల్లో మోదీ ఒకరు"
- విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడి
- భారత ప్రధానమంత్రికి తాను ఆతిథ్యం ఇవ్వనున్నట్టు ట్రంప్ గత నెలలో ప్రకటన

# మీ పని బాగుంది

- అధికారులను ప్రశంసలతో ముంచెత్తిన పవన్ కల్యాణ్
- ఎర్రచందనం ఒక అరుదైన జాతి, దాని పరిరక్షణ చాలా ముఖ్యం
- ఎర్రచందనం సంరక్షణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు
- 195 ఎర్రచందనం దుంగలను గుర్తించి స్వాధీనం చేసుకోవడంలో ఏపీ అటవీ శాఖ, రెడ్ శాండల్స్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు, సిబ్బంది కీలక పాత్ర పోషించారు.



**అమరావతి**

ఎర్రచందనం ఒక అరుదైన జాతి, దాని పరిరక్షణ చాలా ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఎర్రచందనం సంరక్షణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. 195 ఎర్రచందనం దుంగలను గుర్తించి స్వాధీనం చేసుకోవడంలో ఏపీ అటవీ శాఖ, రెడ్ శాండల్స్ యాంటీ స్మగ్లింగ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు, సిబ్బంది కీలక - మిగతా3లో

## పాక్ ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఇండియన్ ఆర్మీ

- జమ్మూకశ్మీర్‌లో ఏడుగురు పాక్ చొరబాటుదారుల హతం
- కశ్మీర్‌లో భారత భద్రతా బలగాలకు విజయం
- చొరబాట్లకు యత్నించిన పాకిస్థాన్ ఉగ్రవాదులు
- పాక్ ప్రయత్నాన్ని దీటుగా తిప్పికొట్టిన భారత సైన్యం



# వైసీపీ గూటికి శైలజానాథ్

- కూటమి ప్రభుత్వ తప్పులపై నిలదీస్తా.. ప్రజల పక్షాన పోరాడుతా
- వైఎస్సార్‌సీపీలో చేరిన అనంతరం మీడియాతో మాజీ మంత్రి శైలజానాథ్
- జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన మాజీ మంత్రి శైలజానాథ్
- చంద్రబాబు నిజ స్వరూపం బయటపడుతోంది



**అమరావతి**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పులపై నిలదీయడమే కాకుండా ప్రజల పక్షాన పోరాటం చేస్తానని కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి, పీసీసీ మాజీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శైలజానాథ్‌తో పాటు ఏఐసీసీ మెంబర్, అనంతపురం డీసీసీ మాజీ అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి కూడా వైయస్ఆర్‌సీపీలో చేరారు. - మిగతా3లో



### రాతపూర్వకంగా

## స్పందిస్తాం

- రాహుల్ ఆరోపణలపై ఈసీ
- రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలు, సూచనలను తాము గౌరవిస్తాం
- దేశవ్యాప్తంగా ఒకేలా తామూ అనుసరించిన విధానపరమైన అంశాలతో త్వరలోనే లిఖితపూర్వకంగా సమాధానం ఇస్తాం
- ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ శుక్రవారంనాడు మీడియా సమావేశంలో ఆరోపణ

### వేగవంతమైన పనితీరుతో

# సత్వర ఫలితాలు

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారు
- వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నాం
- గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు యశక్తులా కష్టపడుతున్నాం
- ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం
- అయితే ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచన



**అమరావతి**

రాష్ట్ర మంత్రులను పనితీరును ఉద్దేశిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు సాధిద్దామంటూ మంత్రులకు సూచించారు ముఖ్యమంత్రి. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజలు అపారమైన నమ్మకంతో 2024 ఎన్నికల్లో 93 స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక తీర్పును ఇచ్చి గెలిపించారని తెలిపారు. వారి ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చేందుకు తొలిరోజు, - మిగతా3లో



# వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు

-మొదటిపేజీ తరువాయి

తొలిగంట నుంచి ప్రయత్నం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసమైన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు యశక్తులా కష్టపడుతున్నామన్నారు.

పింఛన్ల పెంపు, ఉచిత గ్యాస్, అన్న క్యాంటీన్లు వంటి పథకాలతో సంక్షేమం అమలు చేస్తూనే... మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల సాధనతో అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నామన్నారు. ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని సుపరిపాలనతో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని.. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. అయితే ఈ లక్ష్యాలను వేగంగా చేరుకోవాలంటే ప్రభుత్వంలో ఉన్న ప్రతి ఒక్కరూ కష్టపడాలని సూచించారు.

### ఎవరినీ తక్కువ చేయం...

"టీమ్ వర్క్‌గా పని చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధించగలమని నేను విశ్వసిస్తాను. అసాధారణ, వేగవంతమైన పనితీరు చూపితే తప్ప... విధ్వంస రాష్ట్రంలో పునర్నిర్మాణ ఫలితాలను ప్రజలకు చూపలేం. అందుకే ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరు టీం స్పిరిట్‌తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు.. ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల




సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి... సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నాను" అంటూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది. 'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి... సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నానని అన్నారు. .

### మంత్రులకు ర్యాంకులు...

కాగా.. నిన్న ఏపీ కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులతో సీఎం చంద్రబాబు విడిగా సమావేశమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రుల ఫైల్స్ క్లియరెన్స్‌పై పెర్ఫార్మెన్స్‌ను సీఎం చదివి వినిపించారు. అలాగే ఫైళ్ల క్లియరెన్స్‌లో మంత్రులకు ర్యాంకులు ప్రకటించారు. ఏ మంత్రికి ఏ ర్యాంక్ వచ్చింది.. చివరగా ర్యాంక్ ఎవరికి వచ్చిందనే వివరాలను తెలిపారు సీఎం. మొదటి స్థానంలో ఎన్ఎండీ ఫరూఖ్ ఉండగా.. చివరి స్థానంలో మంత్రి వాసంశెట్టి శుభాష్. ఇక ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరవ స్థానంలో నిలిచారు.

ఇక కందుల దుర్గేష్ 2వ స్థానం, కొండపల్లి శ్రీనివాస్ 3వ స్థానం, నాదెండ్ల మనోహర్ 4వ స్థానం, డోలా బాల వీరాంజనేయులు 5వ స్థానం, సీఎం చంద్రబాబు 6వ స్థానం, సత్యకుమార్ 7వ స్థానం, లోకేష్ 8వ స్థానం, బీసీ జనార్ధన్ రెడ్డి 9వ స్థానం, పవన్ కల్యాణ్ 10వ స్థానం, సవిత 11వ స్థానం, కొల్లు రవీంద్ర 12వ స్థానం, గొట్టిపాటి రవికుమార్ 13వ స్థానం, నారాయణ 14వ స్థానం, టీజీ భరత్ 15వ స్థానం, ఆనం రాంనారాయణరెడ్డి 16వ స్థానం, అచ్చెన్నాయుడు 17వ స్థానం, రాంప్రసాద్ రెడ్డి 18వ స్థానం, గుమ్మడి సంధ్యారాణి 19వ స్థానం, వంగలపూడి అనిత 20వ స్థానం, అనగాని సత్యప్రసాద్ 21వ స్థానం, నిమ్మల రామానాయుడు 22వ స్థానం, కొలుసు పార్థసారధి 23వ స్థానం, పయ్యావుల కేశవ్ 24వ స్థానంలో ఉండగా.. ఇక చివరి 25వ స్థానంలో వాసంశెట్టి సుభాష్ నిలిచారు.

# మూడు పథకాలకు డేట్ ఫిక్స్

**నెల్లూరు :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిదినెలలు అవుతుంది. దీంతో త్వరలో మూడు పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వం రెడీ అయింది. వరసగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి సిద్ధమయింది. ముఖ్యమైన పథకాలను గ్రౌండ్ చేయబోతున్నట్లు మంత్రి వర్గసమావేశంలో ముఖ్యమంత్రిచంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులతో ఖజానా ఖాళీ కావడంతో వెంటనే కొన్నిపథకాలను అమలు చేయలేకపోయామని చంద్రబాబు వివరించారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పింఛను మొత్తాన్ని అధికారంలోకి వచ్చిన తొలి నెల నుంచే నాలుగు వేలరూపాయలను అందించడం ప్రారంభించామని చంద్రబాబు తెలిపారు. మరో ముఖ్యమైన మూడు పథకాలను గ్రౌండ్ చేయడానికి రెడీ అవుతున్నామని కూడా చంద్రబాబు తెలిపారు. తల్లికి వందనం నిధులను వచ్చే జూన్ నెల నుంచి ప్రారంభించనున్నారు. విద్యాసంవత్సరం వేసవి సెలవుల అనంతరం ఒక్కొక్కరికీ పదిహేను వేలరూపాయలు ఇవ్వాలని నిర్ణయించారు. ఒక కుటుంబంలో ఎంత మంది పిల్లలున్నప్పటికీ అందరికీ ఈ పథకం అమలుచేస్తామని మాట ఇవ్వడంతో అందరికీ ఇవ్వాలని నిర్ణయించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరినీ ఎంపిక చేయాలని, అనర్హులు ఎవరూ ఇందులో ఉండకుండా విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కూడా మంత్రివర్గ సమావేశంలో చంద్రబాబు కోరారు. ప్రజాధనం వృధా కాకూడదన్న అభిప్రాయంతోనే అనర్హులను పథకాల నుంచి తొలగించాలని ఆయన తెలిపారు. ఇక మరో ముఖ్యమైనది రైతులకు అన్నదాత సుఖీభవ కూడా పథకాన్ని కూడా మే నెల నుంచి అమలు చేయనున్నారు. ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగా రైతుల ఖాతాల్లో ఇరవై వేల రూపాయల నగదును జమ చేయాలని భావిస్తున్నారు. పెట్టుబడి సాయం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి లభించే ఈ సాయంతో రైతులు విత్తనాలు, పురుగు మందులను కొనుగోలు చేస్తారని, అందుకే వారికి అవసరమైన సమయంలో ఈ పథకాన్ని అమలు చేయనున్నామని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి విధివిధానాలను కూడా ఖరారుచేయాలని సంబంధిత శాఖ అధికారులను ,మంత్రిని ఆదేశించారు. ఇక మూడో పథకమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఉగాది నుంచి ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. ఉచిత బస్సు పథకం పకడ్బందీగా అమలుచేయాలని, ఎవరికీ నష్టం కలగకుండా దానిని అమలు చేసేలా నిర్ణయం తీసుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇక ఏప్రిల్ నెలలో మత్స్యకార భరోసాను ఇవ్వాలనికూడా చంద్రబాబు నిర్ణయించారు.

### జగన్ ఫైర్..

బాబు ష్యూరిటీ.. భవిష్యత్ కు గ్యారంటీ అని ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకూ అమలు చేయలేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ అన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బటన్ నొక్కడం పెద్ద పనా? ముసలావిడ కూడా నొక్కుతుందని చెప్పిన చంద్రబాబు దానిని నొక్కలేకపోతున్నార న్నారు. బాబు ష్యూరిటీ.. మోసానికి గ్యారంటీ అన్న రీతిలో తయారైందన్నారు. రొటీన్ గా కథలు చెప్పడమే తప్ప ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. హామీలకు గ్యారంటీ అంటూ ఇంటింటికీ బాండ్లను కూడా పంపించారని ఎద్దేవా చేశారు. అమలు చేయలేకపోతే చొక్కాలు పట్టుకుని నిలదీయమన్న కూటమి నేతలను ఇప్పుడు ఏం చేయాలని జగన్ ప్రశ్నించారు. ఇప్పుడు ఎవరి చొక్కా పట్టుకోవాలి? అని జగన్ నిలదీశారు. 80,820 కోట్ల రూపాయలు ఈ తొమ్మిది నెలల్లోనే ఈ ప్రభుత్వం చేసిందన్నారు. అమరావతి పేరుతో మరో యాభై వేల కోట్ల రూపాయలు అప్పులు చేయడానికి సిద్ధంగా ఉందని జగన్ అన్నారు. చేసిన అప్పులు, చేయబోయిన అప్పులు, మార్క్ ఫెడ్, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ద్వారా ఎనిమిది వేల కోట్ల రూపాయలు అన్నీ కలిపితే లక్షా నలభై వేలకోట్ల రూపాయలు చేసిందన్నారు. సూపర్ సిక్స్ లేదని, తాము గతంలో ఇచ్చిన పథకాలను కూడా అమలు చేయలేదని జగన్ అన్నారు. అమ్మవొడి పాయె.. వసతి దీవెన పాయె... ఫీజు రీఎంబర్స్ మెంట్ పాయె.. అంటూ జగన్ ఎద్దేవా చేశారు. వాహనమిత్ర, నేతన్నల నేస్తం, కాపు నేస్తం, లా నేస్తం వంటి గత పథకాలన్నీ ఆపేశారని జగన్ మండిపడ్డారు. మరి 1,40 లక్షల కోట్ల అప్పులు ఎవరి జేబుల్లోకి పోతున్నాయని జగన్ ప్రశ్నించారు. వాలంటీర్లను ఎలా మోసం చేశారో.. ప్రభుత్వ ఉద్యోగులను కూడా అలాగే మోసం చేస్తున్నారని వైఎస్ జగన్ అన్నారు. పదిహేడు మెడికల్ కళాశాలలను ప్రయివేటుకు అప్పగించాలని ఈ ప్రభుత్వం సిద్ధమయిందన్నారు. పేదలకు ఉచిత వైద్యం కూడా అందించే వాటిని ప్రయివేటు పరంచేస్తుందని జగన్ అన్నారు. తమ హయాంలో పోర్టులను నిర్మించామని చెప్పారు. తొమ్మిదినెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులు రికార్డులు బద్దలు కొట్టాయని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయం ఉద్యోగులను కూడా మోసం చేశారన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతం ఎప్పుడు ఇచ్చారో చెప్పాలంటూ జగన్ అన్నారు. సంపద సృష్టించడమంటే తన వారి ఆస్తులను పెంచుకోవడమే నని జగన్ మండి పడ్డారు. రూపాయి ఆదాయం లేకపోగా, ఇసుక ధర డబల్ అయిందన్నారు. చంద్రబాబు నాయుడు జేబులో సంపద సృష్టి జరుగుతుందన్నారు.

# ఇక పవన్ ఎఫెన్స్...

**కాకినాడ :** జనసేన అధినేత ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రస్తుతం మౌనంగానే ఉంటున్నారు. గత ఏడాది జులై నెలలో మంత్రిగా బాధ్యతలను స్వీకరించిన అనంతరం ఆయన ఎక్కువగా తనకు కేటాయించిన శాఖలపైనే ఫోకస్ పెట్టారు. గ్రామీణ అభివృద్ధి, అటవీశాఖ వంటి విషయాలపై ఆయన సమగ్రంగా అధ్యయనం చేశారు. తన శాఖలో ఏమేం జరుగుతుందో తెలుసుకునే ప్రయత్నం చేశారు. కూటమి కలసికట్టుగా ఉంటేనే విజయం సాధ్యమవుతుందని పవన్ కల్యాణ్ నమ్ముతున్నారు. అందులో భాగంగానే ఏ విషయంలోనూ ఆయన జోక్యం లేదు. కొన్ని అంశాల్లో మాత్రమే ఆయన స్పందించి వదిలేసినా వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు పాజిటివ్ గా రియాక్ట్ అయ్యారు... తొలుత తిరుమల లడ్డూపై ఆయన సనాతనధర్మం కోసం ఆయన ప్రాయశ్చిత్త దీక్ష చేశారు. విజయవాడ కనకదుర్గ గుడి మెట్లను శుభ్రంచేశారు. తిరుమల కొండను కాలినడకన ఎక్కారు. ఈ అంశం గత ప్రభుత్వంలో జరిగిన కల్తీకి వ్యతిరేకంగా ఆయన చేసింది. అయితే తర్వాత ఆయన రాష్ట్రంలో సోషల్ మీడియా పోస్టింగ్ లపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. హోంశాఖపై అసహనం వ్యక్తం చేశారు. అవసరమైతే తాను హోం శాఖ తీసుకుంటానని హెచ్చరించారు. కించపరుస్తూ పోస్టింగ్ లు పెట్టిన వారిని పోలీసులు పట్టించుకోవడం లేదని, చూసీ చూడనట్లు వదిలేస్తున్నారని బహిరంగంగానే ఆరోపించడంతో కూటమిలో కలకలమే రేగింది. ముఖ్యమంత్రి శాంతిభద్రతల వ్యవహారాలను చూస్తుండటంతో చంద్రబాబు ను లక్ష్యంగా



చేసుకుని కామెంట్స్ చేశారని ప్రత్యర్థుల సంబరపడ్డారు. కానీ ఆ వివాదానికి చంద్రబాబు సుతిమెత్తంగా సరిదిద్దారు.. ఇక రేషన్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారంపై కూడా పవన్ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. కాకినాడ పోర్టు నుంచి అక్రమ బియ్యం సరఫరా అవుతున్నాయని తెలిసి అక్కడకు వెళ్లి సీజ్ ది షిప్ అని ఆదేశించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టడంలో తమ కూటమి ప్రభుత్వం ఏ మేరకు ప్రయత్నిస్తుందో చేతల్లోనే ప్రజలకు చూపించగలిగారు. వేల మెట్రిక్ టన్నుల రేషన్ బియ్యం పేదలకు అందాల్సి ఉండగా దానిని అక్రమంగా స్మగ్లర్లు విదేశాలకు తరలించడాన్ని కొంత నిలిపివేయడంలో పవన్ కల్యాణ్ సక్సెస్ అయ్యారు. ఆ తర్వాత పల్నాడుకు వెళ్లి సరస్వతి భూముల వద్ద పరిశీలించి అక్కడి రైతులకు అండగా ఉంటానని చెప్పారు. తర్వాత సరస్వతి భూములను ప్రభుత్వం రద్దు చేసింది. ఇలా వరసగా ఒక్కొక్క సమస్యను పోరాడుతూ దానికి ఫుల్ స్టాప్ పెట్టేందుకు పవన్ కల్యాణ్ చేస్తున్న ప్రయత్నాలు సక్సెస్ అవుతుండటాన్ని అభినందిస్తున్నారు. మరోవైపు పార్టీని బలోపేతం చేయడానికి మార్చి నెల నుంచి ఇక పర్యటనలు చేపట్టాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నారని తెలిసింది. మార్చి నెలలో జనసేన ప్లీనరీ పిఠాపురంలో నిర్వహించాలని నిర్ణయించారు. ఈ ప్లీనరీ ముగిసిన తర్వాత పవన్ కల్యాణ్ పర్యటన రోడ్ మ్యాప్ ను రూపొందించే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తమకుపట్టులేని ప్రాంతాల్లో అంటే రాయలసీమలోని కడప, కర్నూలు, చిత్తూరు, అనంతపురం జిల్లాల్లోనే ఎక్కవగా పర్యటనలు చేయాలని పవన్ కల్యాణ్ భావిస్తున్నట్లు సమాచారం. అక్కడ తిరిగి వైసీపీ అక్కడ బలోపేతం కాకుండా ముందుగానే అక్కడ జనసేనను పటిష్టం చేయాలన్నఆలోచనలో పవన్ కల్యాణ్ ఉన్నారని తెలిసింది.

## వైసీపీ గూటికి శైలజానాథ్

-మొదటిపేజీ తరువాయి

అనంతరం శైలజానాథ్ మీడియాతో మాట్లాడుతూ.. జగన్ నాయకత్వంలో పని చేస్తూ, ఎన్‌డీఏ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకుని ప్రజల పక్షాన పోరాడాలని నిర్ణయించుకున్నాను. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడం లేదు. మరోవైపు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్వీర్యం చేయడం ద్వారా, పేదలకు వైద్య విద్య దూరం చేస్తున్నారు. గతంలో జగన్‌గారు విద్యా రంగంలో చేసిన అమలు చేసిన అనేక సంస్కరణలను ఈ ప్రభుత్వం పక్కన పెట్టింది. రాయలసీమ జిల్లాల్లో రైతుల కష్టాలను కూడా చంద్రబాబు ప్రభుత్వం అస్సలు పట్టించుకోవడం లేదు. వారి తరపున ప్రభుత్వాన్ని నిలదీస్తామని సాకే శైలజానాథ్ వెల్లడించారు. కాగా, సాకే శైలజానాథ్ అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గం నుంచి 2004, 2009 లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కొంతకాలం పాఠశాల విద్యా శాఖ మంత్రిగా కూడా పని చేశారు. వైఎస్సార్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. శెలజానాథ్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని ఆహ్వానిస్తున్నాం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. చంద్రబాబు నిజ స్వరూపం బయటపడుతోంది. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని అనేక మంది మా పార్టీలోకి వస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అనంత వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై.విశ్వేశ్వర రెడ్డి, మేరుగ నాగార్జున, మాజీ ఎంపీ తలారి రంగయ్య, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ వేంపల్లి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 24 నుంచి అసెంబ్లీ సమావేశాలు



ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 24 నుంచి జరగనున్నాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు తెరలేవనుంది. ఈ నెల 27న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ చేపట్టనున్నారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలను మొత్తం 15 పని దినాల పాటు నిర్వహించాలనే యోచనలో కూటమి ప్రభుత్వం ఉంది. మొదటి రోజు బీఏసీ సమావేశం తర్వాత సభ జరిగే రోజుల సంఖ్యపై స్పష్టత రానుంది. ఇక, ఫిబ్రవరి 28న బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో, సభకు పూర్తి స్థాయి సబ్జెక్టుతో సిద్ధమై రావాలని సీఎం చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు.

## మీ పని బాగుంది

-మొదటిపేజీ తరువాయి

పాత్ర పోషించారని అన్నారు. అక్రమ స్మగ్లింగ్ చేస్తున్న 8 మంది నేరస్తులను పట్టుకున్న అధికారులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ ఆపరేషన్‌తో ఎంతో విలువైన సహజ సంపదను అధికారులు రక్షించారని చెప్పారు. అధికారుల తిరుగులేని నిబద్ధతకు ఇది నిదర్శనమని అన్నారు. ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టడంలో మీ అంకితభావం, వేగవంతమైన చర్యలు తీసుకున్న అధికారులను అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వన్యప్రాణులు, అటవీ నేరాలను అరికట్టేందుకు చేస్తున్న అన్ని ప్రయత్నాలకు అండగా నిలుస్తోందని ప్రశంసించారు. ఈ విజయం భవిష్యత్ తరాల వారికి మన అడవులను సంరక్షించేలా చేస్తాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## మద్యం కుంభకోణం వ్యవహారంలో ప్రభుత్వం కీలక నిర్ణయం

**అమరావతి :** వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై కూటమి ప్రభుత్వం దూకుడు పెంచింది. రెండు రోజుల క్రితం విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు నేతృత్వంలో సిట్ బృందాన్ని ప్రభుత్వం నియమించింది. ఇందులో తాజాగా ఎక్సైజ్ శాఖ అధికారులను కూడా బృందంలో సభ్యులుగా నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ.స్వామినాధన్, ఎ.జనార్ధన్ రావు, ఇన్స్‌పెక్టర్‌లు వైకుంఠరావు, దుర్గా ప్రసాద్, రమేష్, శేషయ్య, శ్రీనుబాబు, రమణలను నియమిస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది ప్రభుత్వం. వీరందరినీ వెంటనే రిలీవ్ చేసి విజయవాడ సీపీ రాజశేఖర్ బాబుకు రిపోర్టు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిషాంత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా.. మద్యం కుంభకోణంపై నియమించిన సిట్ బృందం సీఐడీ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయాలని.. ప్రతీ 15 రోజులకు ఒకసారి నివేదికను రూపొందించి సీఐడీ చీఫ్ ద్వారా ప్రభుత్వానికి అందించాలని గతంలోనే ఆదేశించింది. ఎవరినైనా అరెస్ట్ చేసే అధికారం సిట్‌కు ఉంటుందంటూ వారికి పోలీస్‌స్టేషన్‌ను కూడా ఏర్పాటు చేసి.. అధికారాలను కట్టబెట్టింది కూటమి ప్రభుత్వం. తాజాగా మద్యం కుంభకోణంపై విచారించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా అవసరం అవుతారని ప్రభుత్వం భావించింది. దీంతో ఎక్సైజ్ అధికారుల సహకారం తీసుకునేందుకు ఆ డిపార్ట్‌మెంట్‌లో కొంతమంది అధికారులను సిట్ బృందంలో నియమించాలని విజయవాడ సీపీ రాజశేఖర్ బాబు ప్రభుత్వానికి వినతి చేశారు. సపోర్టింగ్ స్టాఫ్‌లాగా వీరందరినీ నియమిస్తూ ప్రభుత్వం ఆర్డర్స్ పాస్ చేసింది. సిట్ బృందంలో ఇప్పటికే రాజశేఖర్ బాబుతో పాటు ఎస్పీలు, అడిషినల్ ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలను నియమించారు. ఇప్పుడు తాజా వీరికి సహకరించేందుకు ఎక్సైజ్ సూపరింటెండెంట్లను, ఇన్స్‌పెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బృందం అంతా కూడా మద్యంపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందానికి సహకరించాలని తెలిపారు. అలాగే సిట్ బృందం అడిగిన వివరాలను సంబంధిత శాఖలు వెంటనే ఇవ్వాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

## మరో వివాదంలో చిక్కుకున్న ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు..

అమరావతి: తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మరో వివాదంలో చిక్కుకున్నారు. కొలికపూడి వేధింపులు తాళలేక డేవిడ్ అనే టీడీపీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం చేశాడు. పార్టీ కోసం కష్టపడిన తనని అక్రమ కేసులతో ఎమ్మెల్యే వేధిస్తున్నారంటూ బాధితుడు నిన్న (గురువారం) ఆత్మహత్యకు యత్నించాడు. ఆత్మహత్యకు గల కారణాలను వివరిస్తూ సెల్ఫీ వీడియో తీసుకున్నాడు. తనను ఏ విధంగా ఎమ్మెల్యే వేధింపులకు గురి చేస్తున్నారో చెబుతూ వీడియో రికార్డు చేసిన అనంతరం పురుగులమందు తాగాడు. గమనించిన కుటుంబసభ్యులు డేవిడ్‌ను చికిత్సనిమిత్తం హుటాహుటిన విజయవాడకు తరలించారు. అయితే బాధితుడి సెల్ఫీ వీడియో బయటకు రాకుండా కొలికపూడి గురువారం రోజున అందరినీ బెదిరించాడంటూ పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. వీడియో ఆలస్యంగా వెలుగులోకి వచ్చినప్పటికీ సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. ఇప్పటికే వరస వివాదాలతో అధిష్ఠానానికి కంటిలో నలుసుగా కొలికపూడి తీరు మారింది. కాగా, గతంలోనూ పలు వివాదాల్లో చిక్కుకున్న ఎమ్మెల్యే కొలికపూడిపై టీటీపీ అధిష్ఠానం సీరియస్ అయ్యింది. టీటీడీ క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరుకావాలంటూ ఆదేశాలు జారీ చేసింది. అయినా ఎమ్మెల్యే తీరులో మాత్రం మార్పు రాలేదు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

## వేసవి దృష్ట్యా జిల్లాలో

# తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 7)

వేసవి దృష్ట్యా జిల్లాలో ఎక్కడా త్రాగునీటికి ఇబ్బంది కలగకుండా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. స్థానికంగా ఉన్న నీటి వనరులు, అవసరాన్ని బట్టి అదనంగా సమకూర్చేందుకు తీసుకోవలసిన చర్యలపై సత్వరమే వాటర్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. ఆయా అంశాలపై శుక్రవారం ప్రకాశం భవనములోని తన చాంబర్లో సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణతో కలిసి సమీక్షించారు. గ్రామాలు, వార్డుల వారీగా అందుబాటులో ఉన్న నీటి వనరులను గుర్తించడంతో పాటు ఏప్రిల్ నెల వరకు ఎంత మేరకు నీరు అవసరమో వాటర్ ఆడిట్ నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. వచ్చే సోమ, మంగళవారాలలో సచివాలయ స్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఈ పని పూర్తిచేసేలా పర్యవేక్షణ చేయాలని ఆమె దిశానిర్దేశం చేశారు. బుధ, గురువారాలలో మండల స్థాయిలో ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ. లు, ఎం.పి.డీ.ఓ. లు వీటిని వెరిఫై చేయాలని కలెక్టర్ చెప్పారు. అనంతరం శుక్రవారం నాటికి తనకు నివేదించాలని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ బాలశంకర్ రావుకు స్పష్టం చేశారు. క్రాష్ కార్యక్రమంలో భాగంగా చేతి



పంపుల మరమ్మతులు, సిపిడబ్ల్యూఎస్ పథకాల కింద అవసరమైన మరమతులపై తక్షణమే దృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. అవసరమైన విడిభాగాలను సమకూర్చుకునేందుకు టెండర్లను పిలవడంపై దృష్టి పెట్టాలని అన్నారు.

**కలెక్టరేట్లో కాల్ సెంటర్....**

తాగునీటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడానికి ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రకాశం భవనంలో ప్రత్యేక కాల్ సెంటర్ ను తక్షణమే ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ , పంచాయతీరాజ్, మున్సిపల్, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బందిని ఈ కాల్ సెంటర్లో విధులకు కేటాయించాలని చెప్పారు. కాగా, ఇందుకోసం (తరువాయి 4లో...)

## కేంద్ర మంత్రి వీరేంద్రకుమార్‌తో

# మంత్రి డోలా భేటీ

### రాష్ట్రానికి రావాల్సిన నిధులు విడుదల చేయాలి

### కోరిన మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 7)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన నిధులు విడుదల చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కేంద్ర మంత్రులను కోరారు. శుక్రవారం 4

# దివ్యాంగులకూ సమాన అవకాశాలు కల్పించినప్పుడే అభివృద్ధి సాధ్యం

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 7)

సమాజంలోని దివ్యాంగులకు కూడా సమాన అవకాశాలు కల్పించినప్పుడే అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సుగమ్య భారత్ యాత్ర' ను శుక్రవారం ప్రకాశం భవనం వద్ద కలెక్టర్ తో పాటు రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల శాఖ డైరెక్టర్ రవి ప్రకాష్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. దివ్యాంగులు, జిల్లా అధికారులు, ప్రజలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్ 2 యాప్‌ను తీసుకువచ్చిందన్నారు. పని ప్రదేశాలు, ఇతర ప్రాంతాల్లో దివ్యాంగులకు ఎదురవుతున్న సమస్యలను ఇందులో అప్ లోడ్ చేస్తే వాటిని పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటారని ఆమె చెప్పారు. రవి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు అవరోధరహిత మార్గం ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఈ సుగమ్య భారత్ యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. దివ్యాంగులకు సమాజంలో ఎదురవుతున్న అవరోధాలను తొలగించి వారికి కూడా అన్నింటా సమాన అవకాశాలు కల్పించడంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ విషయమై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో రాష్ట్రస్థాయి సుగమ్య భారత్ యాత్రను ఒంగోలులో నిర్వహిస్తున్నామన్నారు.

ఈ ర్యాలీలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు జి.అర్చన, జిల్లా పంచాయతీ అధికారి వెంకట నాయుడు, జెడ్పి సిఈఓ చిరంజీవి, ఆర్అండ్‌బి ఎస్ఈ దేవానంద్, డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, మైనార్టీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ధనలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ఈ వరలక్ష్మి, డిఆర్‌బిఎ ప్రాజెక్టు డైరెక్టర్ టి రవికుమార్, డిఎస్ఓ పద్మశ్రీ, డిసిహెచ్ఎస్ సూరిబాబు, మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఉపేంద్ర, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో

# యువకుడు మృతి


### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కందుల



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 7)

మండలంలోని పొదిలి, ఒంగోలు ప్రధాన రహదారిలో తలమల్ల కోల్డ్ స్టోరేజ్ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో కాటూరివారిపాలెం గ్రామానికి చెందిన యువకుడు గంధం ప్రసాద్ (32) మృతి చెందాడు. తెల్లవారుజామున రెండు గంటల సమయంలో ఒంగోలు వైపు నుండి వస్తున్న బడా దోస్త్ వాహనంలో ప్రయాణిస్తున్న కాటూరి వారిపాలెం గ్రామానికి చెందిన గంధం ప్రసాద్ కంచర్ల సత్యంతో కలిసి ప్రయాణిస్తున్నారు. ఒంగోలు నుండి వస్తున్న ఈ వాహనంలో గ్రానైట్ క్వారీలో అర్ధరాత్రి ఒంటిగంటకు విధులు ముగించుకొని ఇంటికి వచ్చే క్రమంలో ఈ వాహనంలో ప్రయాణిస్తున్నారు. వీరి వాహన చోదకుడు నిద్ర మత్తులో ఎదురుగా వస్తున్న టిప్పర్ వాహనాన్ని కుడి వైపుకు వెళ్లి బలంగా ఢీకొట్టింది. ఎదురుగా వస్తున్న దోస్త్ వాహనాన్ని గమనించినా ప్రమాదాన్ని తప్పించేందుకు టిప్పర్ చోదకుడు తన వాహనాన్ని ఎడవైపు రహదారి కిందకు దించి వేగంగా వచ్చి ఢీ కొట్టింది. (తరువాయి 4లో...)



# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



దీంతో దోస్త్ వాహనంలో ఎడమవైపు కూర్చొని ఉన్న ప్రసాద్ ముందు భాగం నుజ్జు నుంచి కావడంతో అందులో ఇరుక్కుపోయాడు. తలకు, నడుముకు బలమైన గాయాలయ్యాయి. ఎడమ కాలు వాహనంలో ఇరుక్కుపోయి విరిగిపోయింది. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. తల, మెడ, నడుము, తీవ్రంగా గాయపడి పెద్ద ఎత్తున రక్త స్రావం కావడంతో కొన ఊపిరితో ఉన్న ప్రసాద్‌ను అతి కష్టం మీద గంటసేపు పోరాడి పోలీసులు బయటకు తీశారు. ప్రసాద్‌కు, డ్రైవర్ కు మధ్యలో ఉన్న సత్యం తలకు గాయాలయ్యాయి. కాలికి బలమైన దెబ్బ తగిలింది. నిద్ర మత్తులో క్షతగాత్రులు తేరుకునేలోగా బడా దోస్త్ వాహన చోదకుడు మెలకువగా ఉన్న సత్యానికి ఎదురుగా గేదలు రావడంతో తప్పించే క్రమంలో టిప్పర్ ఢీకొట్టినట్టు చెప్పి పారిపోయాడు. అయితే సంఘటన జరిగిన తీరు చూస్తుంటే నిద్రమత్తులో ఉన్న బడా దోస్తు డ్రైవర్ ఎదురుగా వస్తున్న వాహనాన్ని గమనించే క్రమంలో తత్తర పాటుతో కుడివైపుకు బండిని తిప్పడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. అతి కష్టం మీద ప్రసాద్ ను బయటికి తీసిన పోలీసులు వెంటనే 108 వాహనంలో పొదిలి ప్రభుత్వ వైద్యశాల తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స సరిగా చేయకపోవడంతో కొనవిపిరితో ఉన్న ప్రసాదను బతికించుకునేందుకు కుటుంబ సభ్యులు గుంటూరు తరలిస్తుండగా ముండ్లమూరు సమీపంలో మృతి చెందాడు. దీంతో ప్రసాద్ మృతదేహాన్ని తిరిగి పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు. తీవ్రంగా గాయపడిన సత్యాన్ని ఒంగోలు తరలించి చికిత్స అందిస్తున్నారు. పొదిలి ఎస్ఐ వి వేమన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక వైద్యులు డాక్టర్ చక్రవర్తి మృతదేహానికి పంచనామా నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సంఘటన గ్రామస్తులను కలచివేసింది. మృతుడు ప్రసాద్కు భార్య కుమార్తె కుమారుడు ఉన్నారు.

**మృతదేహాన్ని సందర్శించిన కందుల....**

రోడ్డు ప్రమాదంలో మృత్యువుతో పోరాడే మృతి చెందిన గంధం ప్రసాద్ మరణ వార్త తెలిసి మార్కాపురం శాసనసభ్యులు నారాయణరెడ్డి స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు చేరుకున్నారు. మృతదేహాన్ని సందర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తెలుగుదేశంపార్టీ ఒక సిన్సియర్ కార్యకర్తను కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్(పండు), మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, తానికొండ వెంకట్రావు, జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు, నారాయణ, పలువురు ప్రముఖులు ఉన్నారు.

# కేంద్ర మంత్రి వీరేంద్రకుమార్‌తో మంత్రి డోలా భేటీ

నాడు ఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖ మంత్రి డా. వీరేంద్ర కుమార్, సహాయ మంత్రి రామ్‌దాస్ అథవాలేతో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా...పీఎం ఏజేఏవై ఆదర్శ గ్రామ్ స్కీం కింద రాష్ట్రంలో ఎంపిక చేసిన 526 గ్రామాలకు రూ.110 కోట్లు విడుదల చేయాలని డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కోరారు. 75 సాంఘిక సంక్షేమ నూతన వసతి గృహాల నిర్మాణానికి రూ. 245 కోట్లు, పీఎంఏజేఏవై కింద డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.193 కోట్లు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు పరిహారం నిధులు రూ.95.84 కోట్లు విడుదల చేయాలని కోరారు. దివ్యాంగ విద్యార్థుల కోసం ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో మూడు హాస్టల్స్ నిర్మించాలని, 23 ఏళ్ళు దాటిన దివ్యాంగులకు వసతి గృహాల్లో ఉండేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కేంద్ర మంత్రులను కోరారు. వీటన్నింటికి వారు సానుకూలంగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌కు తమ వంతు సహాయ, సహకారాలు ఎప్పుడూ అందిస్తామని తెలిపారు.





## వేసవి దృష్ట్యా జిల్లాలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలి

9100121605 నెంబరును కేటాయించినట్లు అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్ కు తెలిపారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్ , కనిగిరి ఇంచార్జ్ ఆర్డిఓ ఎం వెంకట శివరామరెడ్డి, డిపిఓ వెంకట నాయుడు, జెడ్పి సీఈవో చిరంజీవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఫిబ్రవరి 7)

చిలకలూరిపేట క్యాంపు కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గ వ్యాప్తంగా అర్హులైన 49 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం రూ.57,47,975 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఏడుగురికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం రూ.19,66,862 విలువైన ఎల్ఓసీలను రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేశారు.





# ప్రాథమిక దశలోనే వ్యాధుల నుంచి పిల్లలను రక్షించాలి

## జిల్లా సీనియర్ న్యాయాధికారి హేమలత

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 7)

జిల్లా న్యాయసేవాధికార సంస్థ ప్రకాశం జిల్లాలోని జిల్లా బాల భవిత కేంద్రము నందు జిల్లా సీనియర్ న్యాయాధికారి హేమలత అధ్యక్షతన కోఆర్డినేషన్ సమావేశము నిర్వహించారు. సమావేశము నందు జిల్లా న్యాయాధికారి మాట్లాడుతూ జిల్లాలోని అపుడే పుట్టిన బిడ్డ నుంచి 0 - 18 సంవత్సరముల వరకు పుట్టిన పుట్టుకతో లోపాలు గల పిల్లలు పుట్టుకతో అంగవైకల్యము పిల్లల పెరుగుదలలో ఆలస్యము మొదలగు వ్యాధులను నివారించేందుకు అంగన్వాడీ వర్కర్, ఆషా, ఏయన్‌యమ్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ , ప్యానెల్ న్యాయవాదులు మొదలగువారితో బృందాలను ఏర్పాటు చేసి పైన కనపరచిన లక్షణములతో బాధపడుచున్న వారిని స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి వ్యాధులపై అవగాహనా కల్పించి ప్రాథమిక దశలోనే వ్యాధుల నుండి పిల్లలను రక్షించవలసినదిగా తెలిపారు. అదేవిధముగా బాల్య వివాహములను నివారించి ఈ వివాహములు వలన సంభవించు మానసిక సామజిక, ఆరోగ్య పరిణామముల గురించి ప్రజలకు ముఖ్యముగా ఆడ పిల్లల తల్లిదండ్రులకు అవగాహనా కల్పించవలసినదిగా ఆదేశించారు. ముఖ్యంగా బడి ఈడు పిల్లలను గుర్తించి వారిలో పాఠశాలలో మానివేసిన పిలల్లను గుర్తించి వారిపై ప్రత్యక దృష్టి పెట్టాల్సిందిగా తెలిపారు. ఇందుకు సంబంధించి వైద్య ఆరోగ్యశాఖ మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ న్యాయశాఖ బృందములుగా ఏర్పడి ఫిబ్రవరి నెల 10వ తేదీ నుండి 24 వ తేదీ వరకు గృహసందర్శములు నిర్వహించి పై కనపరచిన లక్షణములతో బాధ పడుచున్న పిల్లలను గుర్తించి వారిని తగు పరీక్షలకు ప్రకాశం జిల్లాలోని జిల్లా బాల భవిత కేంద్రమునకు పంపాలని ఆదేశించారు. డాక్టర్ టి.వెంకటేశ్వర్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధి మాట్లాడుతూ గృహ సందర్శనములు చేయునపుడు పిల్లల పౌష్టికాహార పరిస్థితులను కూడా పరిశీలించవలసినదిగా తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో సరఫరా చేయు అన్ని పౌష్టికాహారాహార పదార్థాలను పిల్లలు తప్పక భుజించు విధముగా చూడవలెనన్నారు. అందువలను పోషక ఆహార లోపములను నివారంచవచ్చునట్లు తెలిపారు. అలాగే కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన బంగారు బాల్యం క్రింద ఆడపిల్లలకు సకాలములో సరైన వైద్యపరీక్షలు పౌష్ఠిక ఆహారము ,విద్యను అందించినట్లు అయితే బాల్య వివాహములును నివారించవచ్చునను అని తెలిపారు. ఈ కార్యక్రములో ఐసిడిఎస్ పీడీ హేమ సుజనా, ఆర్బిఎస్‌కె ఎన్‌సిడి నోడల్ అధికారి డాక్టర్ భగీరథి, డాక్టర్ ప్రీతం, డి శ్రీనివాసులు, మాస్ మీడియా అధికారి, సురేష్, డిసిపిఓ, ప్రయివేట్ ఆర్గనేజేషన్ వారు పాల్గొన్నారు.








# మద్దినేనికి ఆదాల శ్రద్ధాంజలి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 7)

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 2వ డివిజన్ గుడిపల్లిపాడులో మద్దినేని అన్నయ్య చౌదరి కాలంచేసిన నేపథ్యంలో శుక్రవారం నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి మద్దినేని అన్నయ్య చౌదరిపార్థివ దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మద్దినేని అన్నయ్య చౌదరికి శ్రద్ధాంజలి ఘటించిన వారిలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాశం శ్రీనివాస్, యేసు నాయుడు, సిహెచ్ హరిబాబు యాదవ్, మల్లు సుధాకర్‌రెడ్డి, కొండేటి నరసింహారావు, కల్లూరు లక్ష్మీరెడ్డి, షేక్ మొయిద్దీన్, పాతపాటి ప్రభాకర్, బెల్లంకొండ వెంకయ్య, నాని, తదితరులు ఉన్నారు.

## ఫ్రైడే - డ్రైడేలో పాల్గొన్న బాపట్ల మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి






(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 7)

బాపట్ల పురపాలక సంఘం పరిధిలో 2వ వార్డు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది ఫ్రైడే -డ్రైడే కార్యక్రమం శుక్రవారం ఉదయం 2వ వార్డ్ క్రిస్టియన్‌పేట్, రామకృష్ణాపురం నందు మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి ర్యాలీతో నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా 2 వ వార్డు నందు గల అంతర్గత రోడ్లను శుభ్రపరిచారు. డ్రైనేజీలలో గల పూడిక తీత పనులను చేశారు. దోమల నివారణకు డే ఫాగింగ్ వార్డు మొత్తం జరిగింది. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ మన గృహ సముదాయాల చుట్టూ ఉన్న ఉపయోగంలో లేని వస్తువులలో నిలిచి ఉంటే అనగా వాడి పారేసిన కొబ్బరి బోండాలు, ఉపయోగంలో లేని కూలర్లలో నిలిచి ఉన్న నీరు, టైర్లలో, తొట్టెలలో, కుండీలలో ఉన్న నీటి గృహ యజమానులు గుర్తించి తొలగించడం ద్వారా దోమల లార్వ వృద్ధి చెందకుండా నిర్మూలించవచ్చని ఆయన అన్నారు. మలేరియా డెంగ్యూ లాంటి జ్వరాలు రాకుండా కాపాడుకోగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో నందు వార్డు ప్రజలు, పురపాలక సంఘ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## గోమాతలకు తగిన వసతి సౌకర్యం కల్పించాలి

### బాపట్ల మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేత



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 7)

జై గోమాత బాపట్ల మున్సిపాలిటీ పరిధిలో 12 గోమాతల చనిపోయి అని సమాచారం రావడంతో చీరాల గోపరి రక్షణ సమితి సభ్యులు, విశ్వహిందూ పరిషత్ చీరాల శాఖ ప్రెసిడెంట్, వారి సభ్యులు విశ్వహిందూ పరిషత్ బాపట్ల జిల్లా ప్రెసిడెంట్ సెక్రటరీ, కార్యవర్గ సభ్యులు, గోబంధువులు సంఘటన స్థలాన్ని పరిశీలించి గోమాతలు మృత్యువకు లోనవ్వకుండా గోమాతలకు తగిన వసతి సౌకర్యాన్ని, ఆహారాన్ని ( గడ్డిని )నీటి వసతిని కల్పించాలని బాపట్ల మున్సిపల్ కమిషనర్ ి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బాపట్ల మున్సిపల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి గోమాతలకు పైన ఉదహరించిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని భరోసా కల్పించి ఉన్నారు. వారికి నా గోమాత అంత మంచి చేకూర్చాలని కోరుకుంటున్నట్లు భారతీయ గోపరి రక్షణ సమితి బాపట్ల, చీరాల శాఖ వారు తెలిపారు.

## వైసీపీ నేత చేవిరెడ్డిని కలిసిన దర్శకుడు రాంగోపాల్ వర్మ

### పోలీసులు నమోదు చేసిన కేసు, ఇతర అంశాలపై చర్చ?





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 7)

దర్శకుడు రాంగోపాల్ వర్మ (ఆర్జీవీ) వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని వైసీపీ నాయకులను కలిశారు. ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం వెల్లంపల్లిలోని అవాజ్ హొటల్లో సమీపంలో మంతనాలు జరిపారు. పోలీసులు నమోదు చేసిన కేసు, ఇతర అంశాల పై చెవిరెడ్డితో ఆర్జీవీ చర్చించినట్టు సమాచారం. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు రాంగోపాల్ వర్మ వైకాపాకు అనుకూలంగా 'వ్యూహం' చిత్రాన్ని రూపొందించారు. ప్రచార సమయంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు, ప్రస్తుత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ వ్యక్తిత్వాలను కించపరిచేలా ఎక్స్ పోస్టులు పెట్టారు. వీటిపై మద్దిపాడు మండల తెదేపా ప్రధాన కార్యదర్శి ఎం.రామలింగం ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణకు సంబంధించి ఒంగోలు రూరల్ పోలీసుల ఎదుట వర్మ శుక్రవారం హాజరుకావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో చెవిరెడ్డితో ముందుగా ఆయన సమావేశమయ్యారు.

## ఆలపాటి నామినేషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 7)

కృష్ణ గుంటూరు జిల్లాల శాసనమండలి అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ శుక్రవారం గుంటూరు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి పాల్గొన్నారు. నామినేషన్ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ నిబత్తత కలిగిన వ్యక్తి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అని అన్నారు. అధినేత ఆదేశాల మేరకు తన శాసనసభ స్థానాన్ని త్యాగం చేసి నేడు ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి కూటమి అభ్యర్థిగా నామినేషన్ వేయటం జరిగిందని ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి మాచర్ల నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ అందించడంలో తన వంతు కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల కూటమి ఎంపీలు ఎమ్మెల్యేలు నాయకులు కార్యకర్తలు అందరూ పాల్గొని నామినేషన్ దాఖలు చేసిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి అభినందనలు తెలిపారు.

## సుందరవల్లి అమ్మ మరణం తీరని లోటు

### శ్రీ సత్య సాయి సేవ సమితి





(షణ్ముఖ వెలుగు, గోరంట్ల, ఫిబ్రవరి 7)

గోరంట్ల, పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాలలో అనేక పేద విద్యార్థుల ఆకలి తీరుస్తూ ఒంటరి మహిళలు, దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపుతూ పుట్టపర్తి శ్రీ భగవాన్ సత్య సాయి బాబా అడుగుజాడలలో నడుస్తూ అందరికీ అమ్మగా సుపరిచితమైన సుందరవల్లి మధురై క్యాన్సర్ ఆసుపత్రిలో శివైక్యం చెందారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని మండలం పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రశాంతి గ్రామస్తులు, శ్రీ సత్యసాయి అక్షర జ్యోతి శిక్షణ కేంద్రం, శ్రీ సత్య సాయి టైలరింగ్ సెంటర్ నందు గోరంట్ల వారి ఆత్మకు శాంతి కలగాలని నిర్వాహకులు దేవాంగ జగదీశ్వర ఆధ్వర్యంలో మౌనం పాటించి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్వేత, సునీత, రామకృష్ణ,సులోచన,హేమ,ఎర్రిస్వామి,నరేష్, ప్రేధర్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై కలెక్టర్, జెసితో చర్చించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 7)

నియోజకవర్గ సమస్యల పై జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ లను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి శుక్రవారం మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారితో నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్ళి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. స్పందించిన కలెక్టర్ ఎమ్మెల్యే ప్రస్తావించిన పలు సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని ఆమె హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు.

## నూతన హాస్పిటల్‌ను ప్రారంభించిన బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 7)

బాపట్ల పట్టణం పాత బస్టాండ్ వద్ద గల అంజుమాన్ కాంప్లెక్స్‌లో డాక్టర్ డి అమూల్య నూతన శశి డెంటల్ హాస్పిటల్‌ని ఏర్పాటు చేశారు. హాస్పిటల్‌ను శుక్రవారం బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యసదుపాయాలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.



# కారంచేడు తహసీల్దార్ ఆఫీసులో ల్యాండ్ పర్చేస్ భూముల ఫైలు మాయం

### కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేసిన చీరాల ఆర్డీఓ, కారంచేడు డిప్యూటీ తహసిల్దార్ అనిత

### ఎల్పీఎస్ భూములను డిస్ప్యూట్ రిజిస్టర్లో పెట్టాలని కారంచేడు తహసిల్దారుకు దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్



(షణ్ముఖ వెలుగు, కారంచేడు, ఫిబ్రవరి 7)

కారంచేడు రెవిన్యూ గ్రామ సర్వే నెంబర్లు 1228, 1229 లో ప్రభుత్వం ఎస్సీలకు భూమి కొనుగోలు పథకం కింద ఎస్సీలకు ఇచ్చిన అన్యాక్రాంత భూముల్ని డిస్ప్యూట్ రిజిస్టర్‌లో పెట్టాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు తహసిల్దార్ నాగరాజును డిమాండ్ చేశారు. శుక్రవారం కారంచేడు వచ్చిన నీలం నాగేంద్రరావు తాసిల్దార్ నాగరాజుతో ల్యాండ్ పర్చేస్ స్కీం కింద ప్రభుత్వం ఎస్సీలకు కొనుగోలు చేసి ఇచ్చిన భూముల ఆక్రమణ, అన్యాక్రాంతంపై చర్చించారు. ఈ సందర్భంగా నాగేంద్ర తహసిల్దార్‌తో మాట్లాడుతూ 2005లో కారంచేడు రెవిన్యూ గ్రామ సర్వే నెంబర్లు 1228, 1229 లో 13 మంది ఎస్సీలకు 47 సెంట్లు చొప్పున భూమి ప్రభుత్వం కొనుగోలు చేసి ఇచ్చిందన్నారు. 2010లో చీరాలకు చెందిన బాబు మాస్టర్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎస్సీ కార్పొరేషన్ తనఖాలో ఉన్న భూములను అక్రమంగా రిజిస్టర్ చేయించుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2024లో 51 జీవో జారీ చేసిందని, ఈ జీవో మేరకు 2005లో భూములు పొందిన లబ్ధిదారుల పేర్లతో ఆన్లైన్ చేయాలన్నారు. అయితే ప్రస్తుత డిప్యూటీ తాసిల్దార్, పూర్వపు ఇన్చార్జి తహసిల్దార్ అయిన అనిత ఎస్సీ లబ్ధిదారుల నుండి తప్పుడు పద్ధతుల్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్న బాబు మాస్టర్ కొమ్ము కాసి భూమి రికార్డుల్ని మాయం చేశారని నాగేంద్ర తాసిల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా కలెక్టర్ మురళి ఆర్డీఓ చంద్రశేఖర నాయుడుతో మాట్లాడుతూ 51 జీవో ప్రకారం ఎస్సీ లబ్ధిదారుల పేర్లను ఆన్లైన్ చేయాలని, తప్పుడు పద్ధతుల్లో రిజిస్ట్రేషన్ పొందిన వ్యక్తులకు చట్టబద్ధత కల్పించవద్దని, న్యాయపరమైన వివాదాలకు అవకాశం ఇవ్వకుండా సదరు భూములను డిస్ప్యూట్ రిజిస్టర్ లో పెట్టాలని ఆదేశించారన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలను చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, కారంచేడు ఇన్చార్జి తాసిల్దార్ అనిత బేఖాతరు చేశారన్నారు. బాబు మాస్టర్ తో కుమ్మక్కై ఎస్సీ లబ్ధిదారుల భూముల ఫైలును ఆఫీసులో లేకుండా మాయం చేశారన్నారు. జిల్లా కలెక్టర్ న్యాయవివాదాలకు అవకాశం కల్పించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తే, బాబు మాస్టర్ అతని బినామీలు కోర్టుకు వెళ్లేందుకు ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, పూర్వపు ఇన్చార్జి తాసిల్దారు అనిత అవకాశం కల్పించారన్నారు. రికార్డులు తెప్పించకుంటే అధికారులపై ఎస్సీ ఎస్టీలు పట్ల విధి నిర్వహణలో అలసత్వం బాధ్యతారాహిత్యం కింద ఎస్సీ ఎస్టీ కేసులో నమోదు చేస్తామని నాగేంద్ర అన్నారు. రికార్డులు వెతికిస్తానని, ప్రభుత్వ ఆదేశాలను, జిల్లా కలెక్టర్ సూచనలను అమలు చేస్తామని తాసిల్దార్ నాగరాజు దళిత నాయకుడు నీలం నాగేంద్రకు హామీ ఇచ్చారు. తహసిల్దారును కలిసిన వారిలో మాల మహానాడు నాయకులు కాకుమాను రవి, గొర్రెముచ్చు ఏలీయా, తదితరులు ఉన్నారు.

## మా ఊరిలో స్కూల్ తీసివేయద్దు

### విద్యార్థులు ఇబ్బంది పడతారు
### మాలపాడు సర్పంచి సిరిగిరి శ్రీదేవి



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 7)

మండలంలోని మాలపాడు సర్పంచి సిరిగిరి శ్రీదేవి మాట్లాడుతూ మా గ్రామంలో ఎంపీ యూపీ స్కూల్ ఉన్నది కానీ మా స్కూల్లో గతంలో ఫస్ట్ క్లాస్ నుండి ఏడో తరగతి వరకు సుమారు 120 మంది పిల్లలు ఉండేవారు . కానీ ఈ మధ్యకాలంలో ప్రభుత్వం ఇంగ్లీష్ మీడియం తీసి వేస్తుందని గ్రామ చుట్టుపక్క ప్రజలు పిల్లలను కొంతవరకు ప్రైవేట్ స్కూలు వైపు మొగ్గ చూపారు. అందువలన ఈ మధ్యకాలంలో ప్రభుత్వం కొత్త జీవో ప్రకారం పిల్లలు తక్కువ గా ఉన్నారని చెప్పి సిక్స్ టు సెవెన్ తీసివేస్తామని ప్రభుత్వ వారు తెలియపరుస్తున్నారు . కానీ మా గ్రామము పొన్నలూరు మండలంకు 15 కిలోమీటర్లు ఇప్పగుంటకు 10 కిలోమీటర్లు చెరువు కొమ్ము పాలెంకు 9 కిలోమీటర్లు ఉంది. మా గ్రామ సచివాలయం పరిధిలో మాలపాడు లింగంగుంట, చెంచు పాలెం, మూలవారిపల్లి తిమ్మపాలెం, శివన్నపాలెం మూలవారిపాలెం దాదాపు 5 పాఠశాలలో ఉన్నవి ఇవన్నీ కూడా ప్రైమరీ స్కూల్ మా గ్రామ సచివాలయం పరిధిలో సుమారు 5,000 మంది జనాభా ఉన్నది అందరూ కూడా ఈరోజు కా రోజు కూలీ పని చేసుకుంటూ జీవము సాగిస్తా ఉంటారు . కావున మేము ప్రాథమిక ఉన్నత పాఠశాలు9 10 కిలోమీటర్ల దూరం ఉన్నందు వలన మా పిల్లలకు ఇబ్బంది కలుగుతుందని ఆందోళన చెపుతున్నాం . మాకు బస్సు సౌకర్యం కూడా కరెక్ట్ టైం లేదు . ఇటు ఇప్పగుంట వెళ్లాలన్నా గొరిసెల వాగు పొంగినప్పుడు ,అలాగే ఇటు చెరువు కొమ్మ పాలెం వెళ్లాలన్నా తిమ్మపాలెం వాగు పొంగిపొర్లినప్పుడు పిల్లలు వెళ్ళుటకు ఇబ్బందికి గురవుతారు. అందువలన మాకు సచివాలయం పరిధిలో ఎంపీ ఏపీ స్కూల్ తీసివేయవద్దని ఒకవేళ తీసివేసిన ఎడల మండల ఉన్నత పాఠశాల ఏర్పాటు చేయాలని కోరారు. మా యొక్క గ్రామ ప్రజల తరఫున మేము కోరుతున్నాము. కావున మాయందు దయ ఉంచి మా గ్రామములో ఎంపీ యూపీస్కూల్ కొనసాగించాలని ఎంఈఓని, కలెక్టర్‌ని విన్నవించుకుంటున్నట్లు మాలపాడు సర్పంచి సిరిగిరి శ్రీదేవి తెలిపారు.

# అలాగాయపాలెం ఎస్సీ కాలనీలో పోలేరమ్మ గుడి శంకుస్థాపన

### గుడి నిర్మాణ దాత ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 7)

మండలంలోని కరేడు పంచాయితీ పరిధిలోని అలగాయపాలెం గ్రామం ఎస్సీ కాలనీలో రెడ్డిపాలెం టిడిపి నాయకులు కోమట్ల వెంకటరామిరెడ్డి, ద్వారం తిరుమల, పెల్లేటి వెంకటరామిరెడ్డి, గుమ్మడి శీను, కోమట్ల శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పోలేరమ్మగుడి నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ గుడి నిర్మాణ దాత నెల్లూరు పార్లమెంట్ సభ్యులు (ఎంపీ ) వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇందుకు ఆహ్వానితులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సమీప బంధువు గొల్లమూడి శ్రీనివాసరెడ్డి చేత శంకుస్థాపన పూజా కార్యక్రమం జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీకి చెందిన పులిపుర్తి ఏడుకొండలు, చేరుకూరి రవి, చేరుకూరి శీను, కరేడు సీనియర్ టిడిపి నాయకుడు బంగారురెడ్డి, అలాగాయపాలెం టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాఠశాలలను, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన స్టేట్ కమిషన్

### – వండిన భోజనం మాత్రం 50 మందికి రికార్డులలో రాసింది మాత్రం 200 మందికి



### రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 7)

శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి బాపట్ల జిల్లాలోని సంతమాగులూరు మండలంలోని వివిధ పాఠశాలలను అంగన్వాడీ కేంద్రాలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంతమాగులూరు మండలంలోని రామిరెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్ రికార్డులను అమె పరిశీలించారు. మక్కెన వారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గైర్హాజరైన విద్యార్థులను 20 శాతం గుర్తించారు. పాఠశాలలో డ్రాపోర్ట్స్ తగ్గేలా చర్యలు చేపట్టాలని ఆమె ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకంలో 50 మంది విద్యార్థులు మాత్రమే భోజనం చేస్తున్నట్లు ఆమె గుర్తించారు. 200 మంది విద్యార్థులు భోజనం చేసినట్లుగా రికార్డ్స్‌లో రాయడంతో ఆమె ప్రదానోపాధ్యాయుడు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం రాగి పిండి, కోడిగుడ్ల ,స్టాక్ నిల్వలతో పాటుగా స్టాక్ రిజిస్టర్‌లను ఆమె పరిశీలించారు. పరిశీలనలో భాగంగా రాగి పిండి , అవుట్ డేటెడ్ స్టాక్ ను ఆమె గుర్తించారు. 300 మంది విద్యార్థులు వుంటే అతి తక్కువ ఎండిఎం తీసుకు కుంటున్నామని నమోదులో మాత్రం ఏక్కువ చూపిస్తున్నారు అని ప్రదానోపాధ్యాయుడు కు షో కాస్ ఇస్ చేయమని డీఈఓ ని ఆదేశించారు. అనంతరం కొమ్మలపాడు గ్రామంలోని హెచ్.ఈ స్కూల్ ను మరియు ఎం బి స్కూల్ను అమీ పరిశీలించారు. అయితే అక్కడ మిడ్ డే మీల్స్, స్కూల్ నిర్వహణకు సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించి అవి సక్రమంగా లేకపోవడం తో వారిపై వెంటనే మెమో ఇష్యూ చేయాలని ఎంఈఓ, డీఈఓ లను ఆదేశించారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు అందించే కోడి గుడ్లను 310 అధికంగా ఉండడాన్ని గుర్తించారు. అంతరం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. సందర్భంగా బాలింతలు ,గర్భిణులకు ఇచ్చే పోషకహారా కిట్టులను పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు అనేదానికి సంబంధించి పూర్తి రికార్డులను పరిశీలించి అంగన్వాడి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అలాగే అంగన్వాడి కేంద్రంలో ఉన్నటువంటి చిన్నారుల ఎత్తులు బరువులను పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందించే పోషకాహారాన్ని టైం టు టై మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందించాలని అన్నారు. ఈ పర్యటనలో ఆమె వెంట ఎస్ డబ్ల్యు వీరాంజనేయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ శాఖల ద్వారానే ఉద్యోగ నియమాకాలు చేపట్టాలి

### ప్రైవేటు ఏజెన్సీలకు అప్పజెప్పాలనే రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాన్ని ఉపసంహరించాలి

### సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ డిమాండ్




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 7)

ప్రభుత్వ శాఖలు, వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగ నియమకాలన్నీ ప్రైవేటు ఏజెన్సీల ద్వారా భర్తీ చేయాలని నిన్న రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయం చేయడాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ డిమాండ్ చేశారు. సీఐటీయూ జీవీబీ కుమార్ మాట్లాడుతూ ప్రైవేటు ఏజెన్సీల ద్వారా నియమకాలు జరిగితే పారదర్శకత లోపించి, నిజమైన మెరిట్ ఉన్న అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. రాజకీయ ప్రమేయం పెరుగుతుందన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ కూడా సక్రమంగా అమలు కాదని పేర్కొన్నారు. ప్రభుత్వమే నేరుగా నియమకాల ప్రక్రియ జరిపితే ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ సంస్థ ద్వారా ఉద్యోగులను నియమించాలని డిమాండ్ చేశారు . గతంలో ప్రైవేటు ఏజెన్సీలకు అవుట్సోర్సింగ్ నియమాకాలను అప్పజెప్పితే పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడిన చరిత్ర ఉందని గుర్తు చేశారు. నిరుద్యోగుల నుండి పెద్ద ఎత్తున డబ్బులు వసూళ్ళు చేసే దళారులు తయారవుతారయ్యారని తెలిపారు. నియమాకాలలో పారదర్శకత లోపిస్తుందని అన్నారు. సామాజిక న్యాయాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉన్నదన్నారు. ప్రభుత్వం తప్పుకుని,ప్రవేట్ సంస్థలకు అప్పజెప్పడం అంటే ప్రభుత్వ బాధ్యత రాహిత్యానికి కారణం అవుతుంది. ఇప్పుడున్న సాంకేతిక విజ్ఞానంతో, సాఫ్ట్ వేర్ తో పారదర్శకంగా నియమాలు జరపటం ద్వారా త్వరగా నియమాకాలు పూర్తి చేయటం చాలా సులువు గా ఉంటుంది. ప్రభుత్వం ఈ పని చేయడానికి సిద్ధపడటం లేదు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ లేక వివిధ డిపార్ట్మెంట్లు తో, వివిధ కేటగిరీలను రకరకాలుగా ఏజెన్సీలకు ముక్కలు ముక్కలుగా విడదీసి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అన్యాయం చేసింది. ఇప్పుడు మళ్లీ ఏజెన్సీ వ్యవస్థను ప్రవేశ పెట్టడం అంటే ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అన్యాయం చేయటం అవుతుంది. గతంలో ఉన్న ఏజెన్సీలు పిఎఫ్ చెల్లించకుండా, ఈఎస్ఐ కట్టకుండా, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల నుండి వసూళ్ళు చేసుకుని వాళ్ల సొంత అకౌంట్లలో వేసుకుని, ఉద్యోగుల డబ్బులు దోచుకుని తిన్నారని అన్నారు. పలు అక్రమ అక్రమాలు చేసిన వారిపై నేటికీ చర్యలు లేవని తెలిపారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టేవారని అన్నారు. మహిళా ఉద్యోగుల పరిస్థితి మరీ దయనీయంగా ఉండేదని అన్నారు. దీర్ఘకాలికంగా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పోరాటం చేస్తే గత ప్రభుత్వం అవుట్సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని, ఉద్యోగులందరినీ ఒకే గొడుగు కిందకి తీసుకొచ్చిందని తెలిపారు. ప్రభుత్వ నిర్వాహణ లో నడుస్తున్న ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ ను కూటమి ప్రభుత్వం మళ్లీ ఏజెన్సీలకు ఇవ్వాలని నిర్ణయం చేయటం ఉద్యోగులకు అన్యాయం చేయడమే అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన క్యాబినెట్ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రిక్రూట్మెంట్ ను నేరుగా డిపార్ట్మెంట్ కాంట్రాక్ట్ పద్ధతిల లోనింపి, నేరుగా ఉద్యోగులకు జీతాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ నిర్ణయం ఉపసంహరించినట్లయితే కాంట్రాక్టు ఉద్యోగులందరిని సమీకరించి ఆందోళన చేయటానికి వెనకాడ బొమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## పోక్సో, మహిళ సంబంధిత కేసుల్లో నిర్దిష్ట గడువులోపు దర్యాప్తు పూర్తి చేయాలి

### విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించం

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి




(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 7)

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను హెచ్చరించారు. జిల్లా ఎస్పీ శుక్రవారం స్థానిక పోలీస్ ప్రధాన కార్యాలయంలోని



సమావేశ హాలులో డిపిఓలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రింది స్థాయి సిబ్బంది పనితీరు మరింత మెరుగుపడే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నూతన సాంకేతిక విధానాన్ని అందిపుచ్చుకుంటూ గస్తీ విధులు మరింత పటిష్టం చెయ్యవలసిన అవసరం ఉందన్నారు. కేసులలో దర్యాప్తు వేగవంతంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దర్యాప్తు అధికారి పోక్సో, మహిళ సంబంధిత కేసులలో 60 రోజుల్లోపు దర్యాప్తు పూర్తిచేసి సంబంధిత కోర్టులలో అభియోగ పత్రం దాఖలు చేయాలన్నారు. కేసులు యొక్క పురోగతికి సంబంధించిన సమాచారం ఎప్పటి కప్పుడు సి.సి.టి.ఎన్.ఎస్ లో అప్లోడ్ చెయ్యాలన్నారు. కేసుల దర్యాప్తులో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిని ఉపేక్షించబోమన్నారు. గతంలో గంజాయి సంబంధిత కేసులలో పట్టుబడిన వారిపై నిఘా ఉంచాలన్నారు. వారిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. పోలీసు సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వారి వినతులకు సంబంధించిన దస్త్రాలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చెయ్యాలని డిపిఓ అధికారులను ఆదేశించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పై ఉండే మైనర్ పిఆర్లు, ఓఈలు సకాలంలో విచారణ జరిపి నివేదిక ఇవ్వాలన్నారు. పోలీస్, డిపిఓ అధికారులు సిబ్బంది నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. ఎవరైనా విధినిర్వహణలో అలసత్వంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, ఏ.ఓ శ్రీనివాసరావు, ఏ ఆర్ డీఎస్పీ విజయసారథి, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ బాల మురళీకృష్ణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ లు నారాయణ, విక్టర్, స్పందన సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ జయకుమార్, ఆర్ఐలు మౌలుద్దీన్, శ్రీకాంత్, ఏ సెక్షన్ సూపరింటెండెంట్ కరీముల్లా, కాలేషా వలి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఆర్ఆర్ కేసులో విచారణకి హాజరైన గుంటూరు మాజీ జీజీహెచ్ సూపరింటిండెంట్ ప్రభావతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 7)

ఆర్ఆర్ఆర్ కేసులో గుంటూరు జీజీహెచ్ మాజీ సూపరింటిండెంట్ ప్రభావతి విచారణకి శుక్రవారం హాజరయ్యారు. ఆర్ఆర్ ఆర్ కస్టోడియల్ టార్చర్ కేసు విషయంలో వైద్య నివేదిక తప్పుగా ఇచ్చారని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో గతంలో ఆర్ఆర్ ఆర్ ఇచ్చిన ఫిర్యాదులో ఐపీఎస్ అధికారి సునీల్ బాబు, రిటైర్డ్ ఏఎస్పీ విజయ్ పాల్, గుడివాడ టీడీపీ నాయకులు కామేపల్లి తులసీతో పాటు ప్రభావతి పేర్లు ఉన్నాయి. ఇప్పటికే అరెస్ట్ లో ఉన్న రిటైర్డ్ ఏఎస్పీ విజయ్పాల్, గుడివాడ టీడీపీ నాయకులు కామేపల్లి తులసి ఉండగా, ఇప్పటికే ప్రభావతికి విచారణకు హాజరు కావాలని నోటీసులు ఇచ్చారు ఎస్ఐటీ అధికారి,ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్. విచారణ నిలుపుదల చేయాలంటూ అరెస్ట్ విషయంలో హై కోర్టును ఆశ్రయించగా ప్రభావతి. హై కోర్టులో ప్రభావతికి చుక్కెదురైంది. దీంతో సుప్రీం కోర్టు మెట్లెక్కారు ప్రభావతి. 6 వారాలు అరెస్ట్ మీద స్టే ఇచ్చిన సుప్రీం కోర్టు.. విచారణకి హాజరు కావాలని సూచించింది. సుప్రీం కోర్టు ఆదేశానుసారం శుక్రవారం ఎస్పీ ఏఆర్ దామోదర్ ముందు హాజరయ్యారు ప్రభావతి. దీంతో విచారణకు వచ్చారు గుంటూరు జీజీహెచ్ మాజీ సూపర్నెంట్ ప్రభావతి.. మధ్యాహ్నం 2 గం. ల తరవాత ప్రభావతి విచారణ చేపట్టారు. ఆర్ఆర్ఆర్ కస్టోడియాల్ టార్చర్ కేసులో తప్పుడు వైద్య నివేదిక ఇచ్చిందని ఆరోపణ చేశారు ఆర్ఆర్ఆర్. నమోదు చేసిన కేసులో ప్రభావతి పేరు.. విచారణకు మొదటిసారి వచ్చిన ప్రభావతిని అరెస్ట్ చేస్తారా? లేక విచారణ మాత్రమే జరుగుతుందా? అని వేచి చూడాలి. గతంలో విచారణకు వచ్చిన రిటైర్డ్ ఏఎస్పీ విజయ్ పాల్.. గుడివాడ టీడీపీ నాయకులు కామేపల్లి తులసి అరెస్ట్ చేసి గుంటూరు కోర్టుకు తరలించారు ఒంగోలు పోలీసులు. అయితే విచారణకు వచ్చిన మాజీ జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రభావతి మధ్యాహ్నం రెండు గంటల తర్వాత విచారణ జరగగా ఆ విచారణ రాత్రి 9 గంటల వరకు విచారణ కొనసాగింది. అనంతరం ఆమె వెళ్లిపోయింది.




## ఐదేళ్ల విధ్వంసాన్ని చక్కదిద్దే బాటలోనే 7 నెలల పాలన

### కూటమి అభ్యర్థి ఆలపాటి నామినేషన్ కార్యక్రమంలో జీవీ

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 7)

రాష్ట్రంలో అయిదేళ్ల వైకాపా పాలన, జగన్ చేసిన నష్టం, విధ్వంసం చక్కదిద్దేబాటలోనే కూటమి పాలన సాగుతోందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. గడిచిన 7 నెలలుగా అదే లక్ష్యంగా ఒక్కొక్క వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పెడుతూ వ స్తున్నారని తెలిపారు. అవి చేసుకుంటూనే అభివృద్ధి, సంక్షేమంలో ఏపీని దేశంలోనే తిరిగి మొద టి స్థానంలో నిలిపేందుకు చేస్తున్న కృషిలో ప్రజల మద్దతు కూడా ఎంతోకీలకమన్నారు. ఉమ్మడి కృష్ణా – గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ శుక్రవారం గుంటూరు కలెక్టరేట్లో నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సంందర్భంగా ఆలపాటికి చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అభినందనలు తెలిపారు. రూ.లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షలాది ఉద్యోగాలు వస్తున్న తరుణంలో ఆయన్ను గెలిపించడానికి పట్టభద్రులంతా చాలా సంసిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజలు కూడా అభివృద్ధి చేసే ప్రభుత్వం వెంటే ఉన్నారని పేర్కొన్నారు. గతంలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ గతంలో మంత్రిగా, రైతు నాయకుడిగా, యువత నాయకుడిగా, విద్యార్థి దశ నుంచి కూడా నాయకత్వం బాధ్యతలు తీసుకుని అనేక సమస్యల పరిష్కారంలో ముందున్నారన్నారు. అపార అనుభవం ఉన్నటువంటి ఆలపాటి రాజేంద్రప్రసాద్ను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆ దిశగా ఎన్డీఏ కూటమిలోని పార్టీలు సమిష్టిగా కృషి చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నక్కా ఆనందబాబు, తెనాలి శ్రావణ్ కుమార్, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, చదలవాడ అరవిందబాబు, భాష్యం ప్రవీణ్, గల్లా మాధవి, నజీర్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, కూటమి నేతలు పాల్గొన్నారు.



## మాజీ సీఎం జగన్ను కలిసిన సింగెపోగు వలి షారోన్

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 7)



మాజీమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సహకారంతో మార్కాపురం మండలం చింతకుంట గ్రామానికి చెందిన వైసీపీ సోషల్ మీడియా సభ్యుడు సింగెపోగు వలి షారోన్ గురువారం తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో మాజీ సీఎం జగన్ను కలిశారు. వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని, పార్టీ కోసం పనిచేసిన వారికి భవిష్యత్తులో మంచి అవకాశం కల్పిస్తానని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తెలిపినట్లు వలి షారోన్ తెలిపారు.

## నేడు మార్కాపురంలో ప్రజాదర్బార్

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 7)

ఈ నెల 8వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో " ప్రజా దర్బార్ " కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ, పొదిలి పట్టణ, మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాల అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. మార్కాపురం, పొదిలి పట్టణాల, మార్కాపురం, తర్లుపాడు కొనకనమిట్ల, పొదిలి మండలాల ప్రజలు తమ సమస్యలను మార్కాపురం ఎమ్మెల్యే, ఆయా శాఖల అధికారులతో చర్చించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు.

## వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 7)

కందుకూరు పట్టణంలోని అలా వారి కళ్యాణ మండపంలో అల్లు శ్రీనివాసరావు కుమార్తె శ్రీలేఖ, శ్రీహరి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. కందుకూరు పట్టణంలోని టి.టి.డి కళ్యాణ మండపం నందు దివి కృష్ణయ్య కుమారుడు అచ్యుత్ కుమార్, పవిత్ర వివాహ కార్యక్రమమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంపీ మాగుంట కోలుకోవాలని మసీదులో ప్రార్ధనలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 7)

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డికి ఇటీవల బైపాస్ సర్జరీ జరిగింది. ఆయన పూర్తి ఆయురారోగ్యాలతో ఉండాలని ఒంగోలులోని ఇస్లాం పేటలో మదరస మసీదులో ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.

## వైభవంగా బట్టువారి నిశ్చయ తాంబూలాల మహోత్సవం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 7)

మార్కాపురం పట్టణంలోని మాధవి గ్రాండ్ కళ్యాణ మండపంలో శుక్రవారం రోజు బట్టు వారి నిశ్చయతాంబూలాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. బట్టు చిన్న జయన్న కామేశ్వరమ్మల కుమార్తె శ్రీజ మనస్వి అల్ల పాకం హరినాథ్ నవిత కుమారుడు మోహిత్ చంద్ నిశ్చయ తాంబూలాల వేడుకకు గాండ్ల సంక్షేమ సంఘం, ఉద్యోగుల సంఘం (ఏజిటియుపిఎస్ఎస్) నాయకులు దాసరి గురుస్వామి ,చిట్టెంచెట్టి వెంకట కృష్ణారావు, పెద్ద సుబ్బారావు, శ్రీనివాసులు, వరికుంట్ల వెంకటేశ్వర్లు, సహదేవుడు వెంకటయ్య, పలువురు బంధుమిత్రులు పాల్గొని కాబోయే వధూవరులకు అభినందనలు తెలిపి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరుల తల్లిదండ్రులు బట్టు చిన్న జయన్న, కామేశ్వరమ్మ, ఆలపాకం హరినాథ్ ,నవిత మాట్లాడుతూ మా నిశ్చయ తాంబూలా వేడుకకు వందలాదిమంది బంధుమిత్రులు హాజరై వధూవరులను ఆశీర్వదించినందుకు చాలా సంతోషంగా ఉందని హాజరైన బంధు మిత్రులందరికీ అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నూతన పోలేరమ్మ తల్లి దేవస్థాన ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రకు ఆహ్వానం

### ఆహ్వానం పలికిన అంచురి వెంకటరెడ్డి, పాలపర్తి రమణయ్య




(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 7)

పామూరు మండల గోపాలపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానం ప్రారంభోత్సవానికి గోపాలపురం పట్టణ టిడిపి నాయకులు అంచూరి వెంకటరెడ్డి, పాలపర్తి రమణయ్య వారు ఇరువురు కలిసి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారిని దేవస్థానం ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీగా జానకీ రఘు ఎన్నిక

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఫిబ్రవరి 7)



పుల్లలచెరువు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ల కుంట జానకీ రఘుకి జిల్లా సెక్రటరీగా నియమిస్తూ వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జానికి రఘు మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా సెక్రటరీ గా నియమించినందుకు జిల్లా అధ్యక్షుడు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డికి, ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్కి కృతజ్ఞతలు తెలియజేసారు. పార్టీ తన పై ఇంకా బాధ్యత పెంచినందుకు, పార్టీ కోసం కష్టపడి,మండలంలో పార్టీ బలోపేతం చేయడానికి తన వంతు కష్ట పడి పని చేస్తానని ఆయన అన్నారు.మండలంలో పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన వారికి అండగా ఉంటానన్నారు. అనంతరం పుల్లలచెరువు మండల వైసీపీ నాయకులు చాపల మడుగు సర్పంచ్ సత్తిరెడ్డి, నాయుడుపాలెం సర్పంచ్ ఆవుల కోటిరెడ్డి, కుందూరు ఉమా మహేశ్వరరెడ్డి, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నుండి ఎందుకు పారిపోయారు

## ప్రాంతీయ విభేదాలతో రెచ్చగొట్టేందుకు ఎత్తులేస్తున్న జగన్
## రాష్ట్రాన్ని పాతాళంలోకి తొక్కేసిన జగన్
## ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ ఛైర్మన్ జివి రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 7)**

రాష్ట్రంలో జరగబోతున్న శాసనమండలి ఎన్నికల బరి నుండి వైసీపీ ఎందుకు తప్పుతుందో సమాధానం చెప్పాలని ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ జీవి రెడ్డి అన్నారు. శుక్రవారం మాచర్ల పట్టణంలో ని నెహ్రూ నగర్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల ఫలితాల అనంతరం వైసిపి ఈవీఎంలపై ఆరోపణలు చేసిందని ఇప్పుడు జరగబోయే శాసనమండలి ఎలక్షన్లు బ్యాలెట్ పేపర్లో జరుగుతున్నాయని మీరు చేసే ఆరోపణలు నిరూపించుకునేందుకు ఇది చక్కటి అవకాశం అని అన్నారు. సమాజంపై ప్రభుత్వ పనితీరుపై అవగాహన ఉన్న ఓటర్లు ఈ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పాల్గొన్న ఉన్నారని బరిలో ఉండి మెజార్టీ సాధించుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. వైసిపి ఎన్నికల బరి నుండి తప్పుకోవడంతో వారు చేసిన ఆరోపణలు నిరాధార ఆరోపణలని సమాధానం లభించింది అని అన్నారు. రాష్ట్రాన్ని జగన్ ఆర్థికంగా పాతాళానికి తొక్కారని అన్నారు ఊహించిన దానికంటే వందరెట్లు వినాశనం చేశారని విమర్శించారు. 9 నెలల కాలంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు రాష్ట్రంలో ఉన్న ఆర్థిక సమస్యల దృశ్య ఇచ్చిన హామీలు అమలులో కొంచెం ఆలస్యం కావచ్చు గాని అమలు చేయము అని చెప్పటం లేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గోతులుగా మారినా రహదారులను పునర్ నిర్మించామన్నారు. సామాజిక పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచుతామంటూ సాగ తీయలేదని ఒక సంతకంతో 3000 గా ఉన్న ఫంక్షన్లో 4000 చేశామన్నారు. రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్నారని గత ప్రభుత్వంలో ప్రజలు భయభ్రాంతులతో జీవించారని అన్నారు. వైసిపి మూడు రాజధాని పేరుతో రాష్ట్రానికి రాజధాని ఏదో తెలియని గందరగోళంలో ప్రజలు బతికారని నేడు సగర్వంగా రాష్ట్ర నడి బొడ్డున ఉన్న అమరావతి రాజధాని అని ప్రజలు తలెత్తుకు తిరిగే విధంగా చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర రాజధాని అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ప్రాంతాలు వారీగా రెచ్చగొట్టేందుకు జగన్ ప్రయత్నిస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో రైల్వే డివిజన్, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ఆంధ్రుల హక్కుగా కేంద్రం సహకారంతో కాపాడమన్నారు. కార్యకర్తల అంచనాలకు అనుగుణంగా వారికి న్యాయం చేయకపోయి ఉండవచ్చని తక్కువ సమయంలో కార్యకర్తలు అంచనాలు ఎక్కువగా ఉండటం ఆశావాహులు ఎక్కువగా ఉండటం వలన ఆలస్యం అవుతున్న మాట వాస్తవమే సమయం చాలా ఉందని అందరికీ న్యాయం చేసే బాధ్యత అధినేత చంద్రబాబు నాయుడు యువనేత నారా లోకేష్ తీసుకున్నారని అన్నారు. కూటమి నేతల మధ్య విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతుంటాయని జరుగుతున్నాయని ఒకరు ఎక్కువ ఒకరు తక్కువ అనేది ఏమీ లేదని అందరూ ఒకరికొకరు పరస్పరం సహకారం చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లేందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. విలేకరుల సమావేశంలో ఎన్డీఏ కూటమి పంగులూరు అంజయ్య, జూలకంటి అక్కిరెడ్డి, ఎనుముల కేశవరెడ్డి, కజం సైదయ్య, కూనశెట్టి వెంకటేశ్వర్లు, కంభంపాటి అనిల్, రామాంజనేయులు, పులి హరి, మున్నా, రాంబాబు యాదవ్, సంబోజి వేణు, బందారు కృష్ణవేణి, కొమ్మెర శివ, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామాయపట్నం పోర్టు ఆధారిత పరిశ్రమల స్థాపనకు భూములు పరిశీలన

## రాష్ట్ర పరిశ్రమల, వాణిజ్య శాఖల కార్యదర్శి ఎన్ యువరాజ్





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 7)**

జిల్లాలోని శుక్రవారం రామాయపట్నం పోర్టు పరిసర ప్రాంతాల్లోని భూములను జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ తో కలసి పరిశీలించారు. తొలుత జిల్లా పర్యటనకు విచ్చేసిన పరిశ్రమల వాణిజ్య శాఖల కార్యదర్శి ఎన్. యువరాజ్‌కు జిల్లా కలెక్టర్ మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం అలగాయపాలెం వ్యవసాయ భూములను పరిశీలించారు. కరేడు చెరువును పరిశీలించి ఆయకట్టు వివరాలను తెలుసుకున్నారు. చెరువులో నీరు సమృద్ధిగా ఉండటం చూసి వర్షాధారమా లేక ప్రాజెక్ట్ ద్వారా నీరు నింపారా అని విచారించారు. అనంతరం టెంకాయచెట్లపాలెం గ్రామ పరిధిలోని భూములను పరిశీలించారు. మ్యాపుల సహాయంతో ప్రభుత్వ, పట్టా భూముల వివరాలను జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం కావలి రూరల్ అనెమడుగు గ్రామ పంచాయతీ లోని సర్వాయపాలెం, అనెమడుగు గ్రామాల భూములను పరిశీలించారు. ఇప్పటికే వివిధ పరిశ్రమలకు కేటాయించిన భూమి వివరాలను ఆరా తీశారు. అనంతరం చెన్నాయపాలెం భూములను పరిశీలించి నేరుగా రామాయపట్నం పోర్టు కు చేరుకున్నారు. పోర్టు పరిధిలో నిర్మాణంలో ఉన్న ఇండోసోల్ సోలార్ ఎనర్జీ ప్లాంట్ ను సందర్శించారు. ప్లాంట్ లో కలియతిరిగి పనుల పురోగతి గురించి కంపెనీ ప్రతినిధులను విచారించారు. ఈ కార్యక్రమంలో మారిటైమ్ బోర్డు సిఇఒ ప్రవీణ్ ఆదిత్య, కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ, కావలి ఆర్డీఓ వంశీకృష్ణ, రామాయపట్నం రాజశేఖర్, తహసీల్దార్లు, ఇతర అధికారులు ఉన్నారు.

# నూతనంగా ట్రక్ ఆటో వర్కర్స్ యూనియన్ కార్యాలయం ఏర్పాటు





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 7)**

మండల కేంద్రమైన ఉలవపాడులో శుక్రవారం నూతనంగా ట్రక్ ఆటో వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యవర్గం గౌరవ అధ్యక్షులుగా గొత్తుల వెంకటకృష్ణ, అధ్యక్షులు కాకు హరిబాబు, ఉపాధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, కార్యదర్శిగా బకమంతుల ఉదయ్ కుమార్, ఉప కార్యదర్శిగా షేక్ సత్తార్, కోశాధికారిగా, సుదర్శ రమేష్ లను, తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం శ్రీ సాయి స్కూల్ ఎదురుగా ఉన్న పాత భారత్ గ్యాస్ బిల్డింగ్ నందు. ఉలవపాడు మండల ట్రక్ ఆటో వర్కర్స్ యూనియన్ నూతన కార్యాలయాన్ని. ఉలవపాడు ఎస్ఐ కే అంకమ్మ చేతుల మీదగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రక్ ఆటో యూనియన్ కార్మికులను ఉద్దేశించి. ఎస్ఐ కే అంకమ్మ మాట్లాడుతూ మండలంలోని ట్రక్ఆటో కార్మికులందరూ ఐకమత్యంగా ఉండాలని, ప్రతి ట్రక్ ఆటో కార్మికుడు యూనియన్ నియమ, నిబంధనలను పాటించాలని, ప్రతి ట్రక్ ఆటో కార్మికుడు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహనములకు సంబంధించి ఇన్సూరెన్స్, వాహనమునకు సంబంధించిన ధ్రువీకరణ పత్రములు అన్ని కూడా పూర్తి ఆధారంతో వాహనంలో అందుబాటులో ఉంచుకోవాలని, వాహనం నడిపేటప్పుడు సెల్ఫోన్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. జాతీయ రహదారి పైన వాహనములను నడిపేటప్పుడు జాగ్రత్తగా వాహనములను నడపాలని, మనం వాహనం తీసుకుని ఇంట్లో నుండి బయటికి వచ్చి మరలా ఇంటికి తిరిగి వెళ్లేంతవరకు మన ఇంట్లో భార్యా పిల్లలు ఎదురు చూస్తూ ఉంటారని ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన ట్రక్ ఆటో కార్మికులను ఉద్దేశించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలోని మండలంలోని సుమారు 40 మంది ట్రక్ ఆటో కార్మికులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో అరెస్ట్

**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, ఫిబ్రవరి 7)**

మండలంలోని చిన్న ఓబినేనిపల్లెలో మహిళ మెడనుండి బంగారు చైను అపహరించిన ఇద్దరి దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు వివరాలను మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు శుక్రవారం మీడియా సమావేశం ద్వారా తెలియజేశారు. కేసును అతి తక్కువ సమయంలో చేధించినందుకు కంభం సిఈ మల్లిఖారుజన్, బేస్తవారిపేట ఎస్ఐలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.




# బాలల సంక్షేమమే ధ్యేయంగా అందరం కృషి చేయాలి

## బంగారు బాల్యం కమిటీ

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 7)**

బాలల సాధికారాతే లక్ష్యంగా శుక్రవారం ఎరువారి పల్లిలో బంగారు బాల్యం, మిషన్ శక్తి కమిటి సమావేశం నిర్వహించారు. బాలల సంక్షేమమే ధ్యేయంగా అందరిలో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత బంగారు బాల్యం కమిటీపై ఉందని ఎరువారిపల్లి గ్రామ సర్పంచ్ బంగారు బాల్యం కమిటీ చైర్మన్ వెంకటయ్య అన్నారు. గతంతో పోల్చుకుంటే చాలా వరకు బాల్య వివాహాలు, బాలకార్మికులు తగ్గిపోయాయని అన్నారు. ఈ దురాచారాలు పూర్తిగా లేకుండా పోవాలని ప్రభుత్వం బాలల హక్కులు, సంరక్షణ,వారి అభివృద్ధి కోసం అమలు చేసే పథకాలను వారి దరి చేర్చేందుకు బంగారు బాల్యం ఉద్దేశం అని అందరం అంకితభావంతో పనిచేస్తున్నామని బాలలహక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నామని గ్రామ కార్యదర్శి పి రవి కుమార్ అన్నారు. కార్యక్రమంలో బాలల హక్కులు, జనన నమోదు, బాల్య వివాహల నిర్మూలన, బాలకార్మికులను బడిబాట పట్టించుట తదితర అంశాలపై చర్చించడం జరిగింది. అనంతరం గ్రామంలో 13 సంవత్సరాల అమ్మాయిని బాల్య వివాహంకు సిద్ధం చేయబోతున్న కుటుంబంకి కౌన్సిలింగ్ ఇచ్చి పెళ్లి కార్యక్రమం ఆపడం జరిగింది. ఈ సందర్భంగా బాల్య వివాహ నిషేధ చట్టం, పోక్సో చట్టం బాలకార్మిక చట్టం నిషేధం పై గంగ పాలెంలో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ వి.సుస్మిత, ఎఎన్ ఎమ్ శ్రావణి,వి ఎ ఓ అనూష,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహబూబ్ ముంతాజ్,పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, దేవమ్మ, కుమారి, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.







# మైత్రి పెర్టినెస్ట్ ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించిన ఆదాల



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 7)**

నెల్లూరు నగరంలోని మినీబైపాస్ రోడ్డు అన్నమయ్య సర్కిల్స్ సమీపంలో నూతనంగా నిర్మించిన మైత్రి ఫెర్టినెస్ట్ సంతాన సాఫల్య కేంద్రం అడ్వాన్సుడ్ లాప్రోస్కోపిక్ ఉమెన్ కేర్ సెంటర్లో ఆపరేషన్ థియేటర్‌ను శుక్రవారం నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఈ హాస్పిటల్ ను ఏర్పాటు చేయడం సంతోష తగ్గ విషయం ఆధునిక టెక్నాలజీ తో నెల్లూరు పట్టణంలో ఈ హాస్పిటల్ ప్రారంభించిన దానివల్ల నెల్లూరు జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. గతంలో ఈ ఆసుపత్రి లేనందున జిల్లా ప్రజలంతా చెన్నై, బెంగళూరు, తిరుపతి తదితర పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకున్న అలాంటిది ప్రజలకు అందుబాటులో నెల్లూరులో ఏర్పాటు చేయడంతో ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రజలంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా ఆదాల కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఎండి గుణపాఠి మిథిలశ్రీ మాట్లాడుతూ అత్యాధునిక సౌకర్యాలతో ఈ ఆసుపత్రిని నెల్లూరు మినీ బైపాస్ రోడ్ లో ఏర్పాటు చేయడం అతి తక్కువ ఫీజులతో అత్యధిక సౌకర్యాలతో ఈ ఆసుపత్రి ప్రారంభించడం కాలానుగుణంగా ఆధునిక టెక్నాలజీతో అన్ని పరికరాలతో ఈ ఆసుపత్ని ప్రారంభించడం మా పూర్వజన్మ సుకృతమని ఆమె ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రజలంతా ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా ఆమె విజ్ఞప్తి ప్రస్తుత రోజుల్లో తినే ఆహారం అలవాటు వల్ల భార్యాభర్తల మధ్య సంతాన సమస్యలు ఏర్పడుతున్నాయని ఆమె అన్నారుఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్ణ వెంకయ్య పాశం శ్రీనివాస్, యేసు నాయుడు, సిహెచ్ హరిబాబు యాదవ్, మల్లు సుధాకర్‌రెడ్డి, కొండేటి నరసింహారావు, కల్లూరు లక్ష్మీరెడ్డి, షేక్ మొయిద్దీన్, పాతపాటి ప్రభాకర్, బెల్లంకొండ వెంకయ్య, నాని, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా ఆలపాటి విజయం లాంఛనమే

## విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, ఫిబ్రవరి 7)**



ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం సాధించడం లాంఛనమేనని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్సీ నామినేషన్ సందర్భంగా గుంటూరులోని ఆలపాటి ఇంటికి రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ తో కలిసి వెళ్లిన ఆయన.., ఆలపాటికి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం అభివృద్ధిపథంలో ముందుకు సాగాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఆలపాటిని గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మరో మంత్రి అనగాని సత్యప్రసాద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మంత్రులు ఇరువురూ ఆలపాటితో ముచ్చటిస్తున్న సమయంలో కూటమి నేత వంగవీటి రాధ అక్కడకు వచ్చారు. తాజా రాజకీయ పరిస్థితులపై వీరంతా కొద్ది సమయం చర్చించారు. వంగవీటి రాధ కూడా ఆలపాటికి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.

# పోలీసుల మెడికల్ క్యాంపును ప్రారంభించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 7)**

పట్టణంలోని డిఎస్పీ కార్యాలయ ఆవరణలో పోలీసు సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఏర్పాటు చేసిన ఉచిత పోలీసుల మెడికల్ క్యాంపును మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల సమస్యలను పరిష్కరించే పోలీసు సిబ్బంది ఆరోగ్యాల పై శ్రద్ధ చూపుతూ ఏర్పాటు చేసిన ఈ మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు, సిఐ సుబ్బారావు, ఎస్ఐలు, ఇతర పోలీసు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాన్సర్, డ్రగ్స్ నియంత్రణపై 5కే మారథాన్ రన్

# రైజ్ కళాశాల, టెక్ బుల్ సంయుక్తంగా

# 9న ఒంగోలులో అవగాహన ర్యాలీ




**రెండు వేల మంది యువతతో నగరంలో భారీ ప్రదర్శన**

**మినీ స్టేడియం వద్ద ర్యాలీని ప్రారంభించనున్న ఎస్పీ దామోదర్**

**ర్యాలీ అనంతరం స్టేడియంలో బహిరంగ సభ**

**హాజరుకానున్న ఎమ్మెల్యే దామచర్ల, కలెక్టర్ అన్సారియా**

**మీడియాతో రైజ్ కళాశాల కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 7)**

క్యాన్సర్, డ్రగ్స్ నియంత్రణపై యువతకు అవగాహన కల్పించేందుకు రైజ్ కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్, టెకబుల్స్ వారి ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీ ఆదివారం ఉదయం 6 గంటల 5కే మారథాన్ రన్ నిర్వహిస్తున్నట్లు రైజ్ కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు, భరత్, ప్రవలిక, టెకబుల్ సిఇఒ భాస్కర్లు తెలిపారు. రైజ్ ఇంజనీరింగ్ కాలేజీలో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రతి వంద మందిలో ముగ్గురు క్యాన్సర్ వ్యాధిబారిన పడుతున్నాట్లు సర్వే ద్వారా తెలుస్తుందని అలానే యువత డ్రగ్సకు బానిసలై వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, వీటిపై అవగాహన కల్పించి యువతకు బంగారు భవిష్యత్తు అందించే దిశగా ఈ 5కే మారథాన్ రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టెక్ బుల్ పిఇఒ భాస్కర్ మాట్లాడుతూ 2 వేల మందితో 5కే మారదాన్ నిర్వహించేందుకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానించిన రెండు వేలకుపైగా దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అందరికి పాల్గొనే అవకాశం కల్పిస్తామని తెలిపారు. అందరికీ పాల్గొనే అవకాశం కల్పిస్తామని తెలిపారు. రైజ్ ట్రెజరర్ శిద్దా భరత్ మాట్లాడుతూ 6 గంటలకే ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న యువకులు మినీస్టేడియం వద్దకు చేరుకుని మిరియాల పాలెం సెంటర్ వద్ద యూటర్న్ తీసుకుని మళ్లీ మినీస్టేడియం వరకు చేరుకుంటుందన్నారు. ఈ మారదాన్ రన్ ను ఎస్పీ ఎఆర్ దామోదర్ ప్రారంభిస్తారన్నారు. అనంతరం మినీస్టేడియంలో జరిగే సభలో బహుమతి ప్రదానం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్ రావు, కలెక్టర్ తమీమ్ అన్సారియా, మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో డైరెక్టర్ ప్రవల్లిక పాల్గొని ప్రసంగించారు.

## వరల్డ్ కప్ ఖో, ఖో పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన శివారెడ్డిని అభినందించిన కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 7)

జనవరి 13 నుంచి 19 వరకు ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన మొట్టమొదటి వరల్డ్ కప్ ఖో, ఖో పోటీల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లా ముండ్లమూరు మండలం ఈదర గ్రామానికి చెందిన పోతిరెడ్డి శివారెడ్డి భారత ఖో, ఖో జట్టుకు ప్రాతినిధ్యం వహించి మంచి క్రీడా ప్రతిభను కనబరిచి గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం కనిగిరి ఎమ్మెల్యే, రాష్ట్ర ఖో, ఖో సంఘం చీఫ్ పాట్రన్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఖో- ఖో సంఘం కార్యదర్శి ఎం సీతారామరెడ్డి, అధ్యక్షుడు టిఎస్ఆర్ కే ప్రసాద్ మాట్లాడుతూ 2023 గోవాలో జరిగినటువంటి 37వ జాతీయ క్రీడల్లో మన రాష్ట్ర పురుషుల ఖో, ఖో జట్టు కాంస్య పథకం సాధించడం జరిగింది. ఈ పథకం సాధించినప్పుడు అప్పటి ప్రభుత్వం ఒక్కొక్క క్రీడాకారుడుకు మూడు లక్షల చొప్పున నజరానా ప్రకటించడం జరిగింది తప్ప అది కార్యరూపం దాల్చలేదన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఈ విషయం తెలుసుకున్న శ్యాప్ చైర్మన్ రవి నాయుడు చొరవ తీసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, ఎం రాంప్రసాద్‌రెడ్డి, క్రీడాశాఖ మంత్రి వెంటనే స్పందించి క్రీడాకారులకు రావాల్సిన నజరానాను వారి యొక్క అకౌంట్లోకి నేరుగా జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఖో, ఖో సంఘం తరపున ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఖో, ఖో సంఘం కార్యదర్శి బి కాశీ విశ్వనాథరెడ్డి, ఏషియన్ ఖో, ఖో గోల్డ్ మెడల్ క్రీడాకారుడు శివనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం


**హాజరైన ఎమ్మెల్సీ తుమాటి మాధవరావు**

**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 7)**

మండల కేంద్రమైన ఉలవపాడు ఎంపీడీవో వారి కార్యాలయంలో మండల పరిషత్ ప్రెసిడెంట్ వాయల మస్తానమ్మ అధ్యక్షతనలో శుక్రవారం రోజున మండల పరిషత్తు సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తుమాటి మాధవరావు పాల్గొని అజెండా పలు అంశములపై మాట్లాడం జరిగింది. మండల స్థాయి ఉన్నత అధికారులు పలు సమస్యలపై వివరణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్ విజయ, ఎమ్మార్వో వి. లావణ్య జడ్పిటిసి, ఎంపీటీసీలు, పంచాయితీ సర్పంచులు, మండల స్థాయి వివిధ శాఖల ఉన్నత అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.







# ప్రకాశం జిల్లా వైసీపీ సెక్రటరీ యాక్టివిటీగా గాయకవాడ సుభాషిణి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 7)**

ప్రకాశం జిల్లా వైసీపీ సెక్రటరీ యాక్టివిటీగా గాయకవాడ సుభాషిణి నియమితులయ్యారు. గాయకవాడ సుభాషిని గత 10 సంవత్సరములుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తన శక్తి మేర పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నందుకు గురువారం విడుదల చేసిన వైసీపీ జిల్లా కమిటీలో సెక్రటరీ యాక్టివిటీగా నియమించినందుకు నా మీద నమ్మకంతో ఈ పదవి వచ్చినందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి, ఒంగోలు పార్లమెంట్ ఇంచార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి, కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌కి, పామూరు మండల వైఎస్ఆర్సిపి నాయకులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ సందర్భంగా సెక్రెటరీ యాక్టివిటీగా నియమితులైన గాయకవాడ సుభాషిని మాట్లాడుతూ రాబోవు 2029 ఎన్నికలలో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేదాకా తన శక్తి మేర వైఎస్ఆర్ పార్టీ అభివృద్ధికి పనిచేస్తానని అన్నారు.

# ఆత్మకూరులో మంత్రి ఆనం సుడిగాలి పర్యటన

**ఈ నెల 9న ఆత్మకూరులో పెద్ద ఎత్తున**

**అభివృద్ధి కార్యక్రమాలకు చకచకా ఏర్పాట్లు**

**హాజరుకానున్న మంత్రులు ఫరూక్, నారాయణ, బీసీ జనార్దన్‌రెడ్డి, సవిత,**

**ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు**

**మంత్రుల పర్యటన, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించి**

**అధికారులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి ఆనం**





**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 7)**

ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న బీసీ బాలికల గురుకుల పాఠశాల ప్రారంభోత్సవానికి సంబంధించి ఏర్పాట్లు పరిశీలించారు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి. బీసీ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖి, విద్యార్థులతో కలిసి మంత్రుల సహపంక్తి భోజనాలు, పాత్రికేయుల సమావేశానికి సంబంధించిన ఏర్పాట్లు పరిశీలించారు మంత్రి. బాలికల తరగతి గదులు, వసతి గదులు, భోజనశాల, వంటగది, ఫర్నిచర్ మొదలైన ఏర్పాట్లను పరిశీలించారు మంత్రి. టిడ్కో గృహ సముదాయాలకు సంబంధించి, రాష్ట్రంలోనే మొట్టమొదటి రామాలయం, ఆత్మకూరు టిడ్కో కాలనీలో ఏర్పాటు భూమి పూజకు ఏర్పాట్లు పరిశీలించారు మంత్రి. ఆత్మకూరులో నూతనంగా నిర్మించనున్న పంచాయతీరాజ్ అతిథి గృహ భవనానికి సంబంధించి శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించారు. ఆత్మకూరులో ప్రారంభానికి ముస్తాబైన ఆర్ అండ్ బి అతిథి గృహాన్ని సందర్శించి, ప్రారంభోత్సవ ఏర్పాట్లు పరిశీలించారు మంత్రి. ఆయా శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మంత్రుల పర్యటన, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పక్కాగా పూర్తి చేయాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచించారు.

## నేషనల్ స్పేస్ సొసైటీ - కాశ్మిక్ వెల్నెస్ ప్రాజెక్ట్ నందు బాపట్ల నారాయణ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ భాగ్యరాణి






**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 7)**

బాపట్ల పట్టణంలో నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన నేషనల్ స్పేస్ సొసైటీ వారు నిర్వహించిన పోటీలలో హానర్బల్ మెన్షన్‌గా నిలిచారు. ఈ విద్యార్థులు కటారి చరణ్ శివసాయి ఎనిమిదో తరగతి, అప్పాల నిఖిల్ రెడ్డి ఎనిమిదో తరగతి, ఎలిక శశిధర్ యాదవ్ ఆరవ తరగతి, చేసిన ప్రాజెక్ట్ కాస్మిక్ వెల్నెస్ నందు ప్రతిభ కనబరిచారు. ఈ విద్యార్థులను ఏజీఎం శివ నాగరాజు, ప్రిన్సిపల్ భాగ్యరాణి అభినందించారు. ఈ సందర్భంగా ఎజియమ్ శివనాగరాజు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కొన్ని వేల ప్రాజెక్టుల్లో బాపట్ల నారాయణ స్కూల్ విద్యార్థులు ప్రాజెక్టు ఎంపిక కావడం చాలా అభినందనంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ భాగ్యరాణి మాట్లాడుతూ,స్కూల్ విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా జరిగే ప్రాజెక్టుల్లో మా స్కూల్ పిల్లలు ఎంపిక కావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సాంబశివరావు, ఆర్డినేటర్ తిరుమలరావు, ఏడి రవిచంద్రబాబు, బయాలజీ టీచర్ కీర్తి సంతోష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆదాలతో కాకాణి భేటీ

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 7)**





జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆదాల క్యాంపు కార్యాలయంలో ఇరువురు నాయకులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు జిల్లాలో పార్టీ బలోపేతంపై, ఇతర రాజకీయ అంశాలపైన చర్చించారు.

## బాబాయ్ మిలటరీ హోటల్‌ను ప్రారంభించిన అమరావతి కృష్ణారెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 7)**

నెల్లూరు పట్టణంలోని చిల్డ్రన్స్ పార్క్ రోడ్లో బాబాయ్ మిలటరీ హోటల్లు, హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కళాకారుల సంఘం రాష్ట్రఅధ్యక్షుడు అమరావతి. కృష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకులు ఈ మిలటరీ హోటల్లు ప్రారంభించడం సంతోషదగ్గ విషయం అన్నారు. నెల్లూరు పట్టణ ప్రజలకు అందుబాటులో సరసమైన ధరలతో మిలటరీ భోజనం ఏర్పాటు చేయడం హర్షదగ్గ విషయం అన్నారు. దీన్ని ప్రజలందరూ ఆదరిస్తారన్న నమ్మకం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. పట్టణంలోని ప్రజలంతా ఈ హోటల్ ను విజిట్ చేసి భోజన ప్రియులంతా భోజనం చేస్తారన్న నమ్మకం ఉన్నదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాదాల. వెంకటేశ్వర్లు, కృష్ణ ప్రసాద్, తోపాటు హోటల్ నిర్వాహకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 7)**





కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పుట్టినరోజు ఫిబ్రవరి 8 సందర్భంగా ఆయనకు 565 హైవేలో కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు టిడిపి నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచి నియోజకవర్గంలో సిమెంట్ రోడ్లు, ప్రభుత్వ వైద్యశాలలు, విద్యా, వైద్యం మౌలిక వసతుల కల్పనలో వేగంగా ముందుకు పోతూ ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా నిలిచిన డాక్టర్ ఉగ్ర అభినందనీయుడని వారన్నారు. భవిష్యత్తులో డాక్టర్ ఉగ్ర మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండిశెట్టి రమణయ్య, వరికూటి హనుమంతురావు, సిద్ధమూర్తి లక్ష్మీనారాయణరెడ్డి, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, కటకం శివ, గోపి,


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com